# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

ఆదివారం, జూలై 2, 2023




## ఈ నెలంతా వానలే!

### సాధారణం, అంతకంటే ఎక్కువ వర్షపాతం నమోదుకు అవకాశం

### గత నెలలో ఏకంగా 26 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదు

**హైదరాబాద్:** వానాకాలం ఇక జోరందుకోనుంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో లేదు. నైరుతి రుతుపవనాల సీజన్ జూన్ 1వ తేదీ నుంచి సెప్టెంబర్ నెలాఖరు వరకు పరిగణిస్తారు. అయితే జూన్ నెలలో మూడు వారాల తర్వాత రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించడంతో వానలు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వానలు జోరందుకున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది.





## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ జూలై 1, (వాయిస్ టుడే):** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి మొదలు కానున్నాయి. పార్లమెంటరీ కమిటీ క్యాబినెట్ కమిటీ ఈ సమావేశాల తేదీల్ని ఖరారు చేసింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో క్యాబినెట్ కమిటీ సమావేశం

2లో



## తెలుగు రాష్ట్రాల్లో రీ ఫండ్ స్కామ్

**హైదరాబాద్, జూలై 1, (వాయిస్ టుడే):** ఏపీ, తెలంగాణలో 16 ప్రాంతాల్లో ఏకకాలంలో ఐటీ సోదాలు నిర్వహించడం కలకలం రేపింది. ఆదాయపు పన్ను శాఖలో రూ.500 కోట్లకు పై మొత్తంలో రీఫండ్ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు.. ఏపీ, తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. తప్పుడు ధృవీకరణ పత్రాలతో

2లో



## శంషాబాద్ టూ నాగోల్ పరుగులు

### మరో రెండేళ్లలో శంషాబాద్ కు మెట్రో

**హైదరాబాద్, జూలై 1, (వాయిస్ టుడే):** హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్‌పై నిర్మించిన ఇంటర్ ఛేంజ్‌ను మంత్రులు కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. నార్సింగి వద్ద రూ.29.50 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మించారు. ఔటర్ రింగ్‌రోడ్డుపై నిర్మించిన 20వ ఇంటర్ ఛేంజ్ ఇది. ఔటర్ రింగ్ రోడ్‌పై నిర్మించిన 20వ ఇంటరర్‌ఛేంజ్‌ను

2లో



## డబ్బులిచ్చి మరీ భర్త హత్య

**నల్గొండ, జూలై 1, (వాయిస్ టుడే):** ఇంటిని మరచి జల్సాలకు అలవాటు పడినా భర్తను భరించలేక సుఫారీ ఇచ్చి మరీ దారుణంగా హత్య చేయించింది ఓ మహిళ.. ఈ దారుణ ఘటన తెలంగాణాలో వెలుగు చూసింది..ఈ హత్య జరిగి నాలుగు రోజులు అయిన భార్య అసలు ధోషి అని తెలడంతో ఈ ఘటన వెలుగు చూసింది..వివరాల్లోకి

2లో



## క్లీంకార బారసాలకు చిరు గిఫ్ట్స్

**హైదరాబాద్, జూలై 1, (వాయిస్ టుడే):** మెగా కుటుంబంలోకి లిటిల్ ప్రిన్సెస్ రావడంతో చిరంజీవి కుటుంబంలో పండగ వాతావరణం ఏర్పడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి తన కుటుంబంలోకి మహాలక్ష్మి అడుగు పెట్టిందంటూ ఎంతగానో మురిసిపోయారు. అభిమానులు కూడా ఘనంగా సంబరాలు చేసుకుంటున్నారు. అయితే శుక్రవారం మెగా ఇంట ప్రిన్సెస్ నామకరణ దినోత్సవ వేడుక ఘనంగా జరిగింది. ఇదిలా ఉండగా చిరంజీవి తన మనవరాలు పేరును ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. దాదాపు 11 ఏళ్ల తర్వాత రామ్ చరణ్ ఉపాసన లు తల్లిదండ్రులు అయ్యారు. దీనితో మెగా కుటుంబం సంబ రాల్లో మునిగిపోయింది. జూన్ 20న ఈ దంపతులకు పండంటి ఆడబిడ్డ జన్మనిచ్చింది. ఇక ఆడబిడ్డ పుట్టడంపై మహాలక్ష్మి పుట్టిందంటూ కుటుంబంతో సహా చిరంజీవి కూడా ఎంతగానో ఆనందపడ్డారు. ఇక ఉపాసన డిశ్చార్జ్ సమయంలో కూడా రామ్ చరణ్ మీడియాతో మాట్లాడుతూ ఎంతో ఆనందం వ్యక్తం చేసారు.

# ట్రిపుల్ ఆర్.. బీజేపీకి.. రాం.. రాం..




- దూరమయ్యే యోచనలోఈటెల, రఘునందన్
- రాజాసింగ్ సస్పెన్షన్‌పై తొలగని ఉత్కంఠ
- ఈ ముగ్గురూ పార్టీకి దూరంగా ఉంటారనే విశ్లేషణలు
- ఈటెల సెక్యూరిటీ ఎపిసోడ్‌ను అనుకూలంగా మార్చుకున్న బీఆర్ఎస్

*భారతీయ జనతా పార్టీ.. ఆర్ఎస్ఎస్ మూలాలు ఉన్న ఈ పార్టీ క్రమశిక్షణకు మారు పేరని గుర్తింపు. గ్రూపు తగాదాలు, అంతర్గత కలహాలకు తావు లేని పార్టీ అని పేరు. కానీ.. ప్రస్తుత పరిణామాలు రాష్ట్రంలో బీజేపీలో దీనికి పూర్తి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. దీంతో.. పార్టీలో ట్రిపుల్ ఆర్‌గా గుర్తింపు పొందిన ఈటెల రాజేందర్, రఘునందన్‌రావు, రాజాసింగ్‌లు పార్టీకి దూరమయ్యే యోచనలో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఎన్నికల సమయంలో పార్టీకి చేటు జరుగుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. - హైదరాబాద్, వాయిస్ టుడే*

### తాజాగా సెక్యూరిటీ ఎపిసోడ్

ఈటెల.. తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం దక్కట్లేదనడానికి.. తాజాగా తనకు సెక్యూరిటీ కల్పించే విషయంలో బీజేపీ అధిష్టానం వ్యవహరిస్తున్న శైలిని ఉదహరిస్తున్నట్లు తెలుస్తోంది. తనకు ప్రాణహాని ఉందని.. రక్షణ కల్పించాలని ఈటెల కోరినా.. బీజేపీ అగ్రనేతలు, రాష్ట్ర స్థాయి నేతల నుంచి సంఘీభావం, తగిన చర్యలు కొరవడ్డాయని ఆయన ఆవేదన చెందుతున్నట్లు సమాచారం.దఅదే విధంగా.. తాజాగా పార్టీ నేత జితేందర్ రెడ్డి చేసిన ట్వీట్ కూడా ఈటెలను నొప్పించినట్లు తెలుస్తోంది. తాను చేసిన ట్వీట్ బండి సంజయ్ నాయకత్వాన్ని ప్రశ్నించే వాళ్లను ఉద్దేశించిందని జితేందర్ క్లారిటీగా చెప్పడంతో.. ఈటెల మనసులో అది బలంగా నాటుకున్నట్లు సమాచారం. ట్వీట్ ఉద్దేశం ఆయననే అడగాలని ఈటెల స్పందించినా.. సంజయ్ నాయకత్వంపై వ్యతిరేకత చూపుతున్న వారిలో ఒకరిగా ఈటెల పేరు వినిపిస్తోంది.

### ఈటెల.. గత కొన్ని నెలలుగా అంటీ ముట్టనట్లుగా

బీజేపీలో ట్రిపుల్ ఆర్‌గా గుర్తింపు పొందిన నాయకుల్లో మొదటి వరుసలో నిలిచేది ఈటెల రాజేందర్ అనేది నిస్సందేహం. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమకాలీనుడు, ఆయనకు ఒకప్పుడు కుడి భుజంగా వ్యవహరించి.. తర్వాత విభేదించి బీజేపీలో చేరిన ఈటెల రాజేందర్.. హుజూరాబాద్ ఎన్నికల్లో ఘన విజయంతో తన సత్తా చాటుకున్నారు. వ్యక్తిగత ఇమేజ్‌తోనే ఆయన గెలుపొందినట్లు.. బీజేపీ ఇమేజ్ ఏమీ లేదని అప్పట్లో పలువురు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. సొంత నియోజకవర్గంలో ఆ స్థాయిలో క్యాడర్.. బీఆర్ఎస్ నేతల్లోనూ పలువురితో సత్సంబంధాలు ఉన్న ఈటెల రాజేందర్ విషయంలో బీజేపీ మాత్రం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా.. ఈటెల వచ్చిన తర్వాత.. ఆయన దూకుడు బీజేపీలో మొదటి నుంచి ఉన్న వారికి నచ్చలేదని.. ముఖ్యంగా పార్టీ అధ్యక్షుడు బండి వర్గానికి, ఈటెలకు మధ్య పొసగట్లేదని వార్తలు ఉన్నాయి. దీనిపై అధిష్టానం వద్ద ప్రస్తావించినా.. ఈటెలకు సరైన హామీ లభించలేదని తెలుస్తోంది.

### రఘునందన్ కూడా

మరో వలస నేత.. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు కూడా బీజేపీ వైఖరిపై అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. తన ఇమేజ్, తన బలానికి తగిన హోదా లభించట్లేదని ఆయన సన్నిహితుల దగ్గర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా.. ఓఆర్ఆర్ లీజ్ వెనుక కుంభకోణం ఉందని తాను దూకుడుగా వెళ్లినా.. పార్టీ వర్గాల నుంచి ఆశించిన మద్దతు లభించలేదని కూడా ఆయన అంటున్నట్లు సమాచారం. అంతేకాకుండా.. క్షేత్రస్థాయిలో చేపట్టే కార్యక్రమాల విషయంలోనూ సరైన నిర్దేశం లభించట్లేదని.. పార్టీ రాష్ట్ర స్థాయి నాయకత్వం నుంచి సహకారం లభించట్లేదని చెబుతున్నట్లు సమాచారం.

- మిగతా 2వ పేజీలో

## పొంగులేటీ పువ్వాడ మధ్య పొలిటికల్ వార్

**ఖమ్మం, జూలై 1, (వాయిస్ టుడే):** ఖమ్మం వేదికగా జూలై 2న జరిగే కాంగ్రెస్ బహిరంగ సభలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హస్తం పార్టీలోకి చేరనున్నారు. రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే సభ జరగడానికి గంటలు మిగిలిన తరుణంలో ఖమ్మంలో రాజకీయ సెగలు మొదలయ్యాయి. స్థానిక లీడర్లు అయిన పొంగులేటి-మంత్రి అజయ్ వర్గాల మధ్య వాతావారణం హీటెక్కుతోంది. ఒకరిపై మరొకరు 'సై అంటే సైసై' అంటున్నారు. అక్కడితో ఆగక లేఖాస్త్రాలు, పోస్టర్లతో పరస్పర విమర్శలు చేసుకుంటున్నారు.ఇదిలా కొనసాగుతుండగానే పొంగులేటి అనుచరులైన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, చీకటి కార్తిక్‌లకు మంత్రి అజయ్ వర్గం వార్నింగ్ ఇచ్చారు. 'మంత్రిపై చిల్లర కామెంట్లు చేసినవాళ్లు క్షమాపణ చెప్పాలని, కాళ్లపై పడి క్షమాపణలు చెప్పాలని లేదంటే శవాలు కూడా దొరకవంటూ' వార్నింగ్ ఇచ్చారు.కాగా, తన అనుచరులకు వస్తున్న వార్నింగ్‌లపై పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. 'నా అనుచరులను చంపుతామని బెదిరిస్తున్నారు.



వార్నింగులకు భయపడేది లేదు. వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ది చెబుతారు' అని పొంగులేటి పేర్కొన్నారు. ఇక ఖమ్మం వేదికగా జరగబోయే కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొంటారు. పొంగులేటి శ్రీనివాసరావు, జూపల్లి కృష్ణారావు, వారివారి అనుచరులు అంతా.. రాహుల్ సమక్షంలో ఖమ్మం ప్రజల ముందు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్నారు.

**పెద్ద ఎత్తున రాజీనామాలు**

ఉమ్మడి జిల్లాలో బీఆర్ఎస్ నేతలు పెద్ద ఎత్తున రాజీనామా బాట పట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ - మిగతా 2వ పేజీలో

## అధికారులు చెంచాగిరి విధనాలు మార్చుకోవాలి: పొంగులేటి



**ఖమ్మం:** పొంగులేటి కార్యాలయంలో శ్రీనివాస రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆదివారం రేపు సాయంత్రం రాహుల్ గాంధీ ఖమ్మం రానున్నారు. ఈ బహిరంగ సభలో నేను నా ముఖ్య అనుచరులు కాంగ్రెస్ తీర్థం తీసుకుంటా. గడిచిన 45 రోజులు అహర్నిశలు కష్టపడి కార్యకర్తలను సభకు తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ఆర్టీసీ బస్సులను అడిగితే ఇవ్వలేదు. రాహూల్ గాంధీ వస్తున్నందుకు ఆయనకు మద్దతు తెలిపేందుకు లక్షలాది మంది ప్రజలు వస్తున్నారు. సభా ప్రాంగణ చుట్టూ పక్కల

- మిగతా 2వ పేజీలో

## బోనాల నిర్వహణపై మంత్రులు అల్లోల, తలసాని సమీక్ష

### మహంకాళీ బోనాలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి ఆహ్వానం

**హైదరాబాద్, జూలై 1:** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపట్టే బోనాల పండుగను వైభవంగా నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బోనాల ఏర్పాట్లు, నిర్వహణపై దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అధికారులతో డా.బీఆర్. అంబేడ్కర్ సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. బోనాలు ఉత్సవాల నిర్వహణపై అధికారులకు దిశా నిర్దేశనం చేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. తెలంగాణ అస్తిత్వానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన బోనాల ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు సీయం కేసీఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించి, గత తొమ్మిదేళ్ళుగా ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. బోనాల ఉత్సవాలకు ఈ ఏడాది రూ.15 కోట్లు కేటాయించారని, ఆ నిధులను సద్వినియోగం చేసుకుని బోనాలను ఘనంగా నిర్వహించాలని చెప్పారు. ప్రొటోకాల్



ప్రకారం డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్, డిప్యూటీ మేయర్, తదితరులు 26 దేవాలయాల్లో ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలను సమర్పించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జూలై 9వ తేదీన సికింద్రాబాద్ మహాంకాళి బోనాలు, 16న హైదరాబాద్ పాతబస్తీ బోనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలకు వారం రోజుల ముందే ఆలయాల్లో బోనాల ఏర్పాట్ల కోసం ప్రత్యేక ఆర్థిక సహాయం చెక్కు

- మిగతా 2వ పేజీలో

## అవినీతిలో చిన్న ఆధారమే లింగమనేని ఇల్లు



**విజయవాడ, జూలై 1, (వాయిస్ టుడే):** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నివాసం ఉంటున్న ఇల్లును న్యాయస్థానం జప్తుకు ఆదేశించటం సంచలనంగా మారింది. ఈ వ్యవహారంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి ఘాటుగా వ్యాఖ్యలు చేశారు. రాజధాని విషయంలో చంద్రబాబు అవినీతికి పాల్పడిన వ్యవహారాలు అన్ని బయటకు వస్తాయని అన్నారు. చంద్రబాబు అక్రమంగా

- మిగతా 2వ పేజీలో





## పవన్ పై అంబటి వ్యాఖ్యలు

**గుంటూరు జూలై 1, (వాయిస్ టుడే):** జనసేనాని పవన్‌పై మరోసారి ధ్వజమెత్తారు మంత్రి అంబటి రాంబాబు.. పవన్ పంది మీద ఊరేగుతున్న పిచ్చికుక్క.. పెళ్లిళ్ల వీరుడు పవన్ కల్యాణ్.. అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.. భీమవరం వేదికగా ప్రభుత్వంపై పవన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన అంబటి.. ఢిల్లీలో పెద్దలలో నీకు సన్నిహిత సంబంధం ఉంటే రాష్ట్రానికి మేలు చేయ్.. సీఎం జగన్ ను బెదిరిస్తున్నావా..? మతి భ్రమించి మాట్లాడుతున్న పవన్ లో పిచ్చి కుక్క లాంటి వాడు అంటూ మండిపడ్డారు. జగన్ రాజకీయాన్ని చూసి నేర్చుకో.. తప్పుడు కేసులు పెట్టినా జగన్ భయపడ కుండా పోరాటం చేశాడని గుర్తుచేశారు. నలుగురు విప్లవ కారులు పేర్లు తెలిస్తే నువ్వు విప్లవ కారుడివా..? వివాహ వ్యవస్థలో విప్లవం తెచ్చావా? అంటూ సెటైర్లు వేశారు.వివాహ వ్యవస్థ పై నీకు నమ్మకం లేదు.. పెళ్లిళ్ల వీరుడు పవన్ కల్యాణ్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు మంత్రి అంబటి రాంబాబు. అలాంటి వ్యక్తి ప్రజలకు నీతులు చెప్తున్నాడు.. పేదలకు, పెత్తందార్ల మధ్య పోరాటంలో జగన్ పేదల పక్కన నిలబడితే పవన్, చంద్రబాబు పక్కన చేరాడని విమర్శించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లో అవినీతి, కేసు నమోదు



**హైదరాబాద్, జూలై 1, (వాయిస్ టుడే):** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధిలో అవినీతి చోటు చేసుకుంది సీఎంఆర్ఎఫ్‌లో జరిగిన అవినీతిపై సీఐడీ కేసు నమోదు చేసింది. సీఎం రిలీఫ్ ఫండ్ స్కాంపై సిఐడి దర్యాప్తులో విస్తుపోయే అంశాలు బయటికి వస్తున్నాయి. అవినీతికి

- మిగతా 2వ పేజీలో

## ఈటెలకు వై ప్లస్ కేటగిరి



**హైదరాబాద్, జూలై 1, (వాయిస్ టుడే):** బీజేపీ ఎమ్మెల్యే ఈటలకు భద్రత పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఎక్స్ కేటగిరీగా ఉన్న ఈటల భద్రతను వై ప్లస్ కేటిరీకి పెంచుతూ

- మిగతా 2వ పేజీలో

## ఈటెలకు వై ప్లస్ కేటగిరి

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయం తీసుకుంది. గత వారం రోజుల నుండి తన భర్తకు ప్రాణహాని ఉందంటూ భార్య జమున ఆరోపణలు చేసింది. బీఆర్ఎస్‌కు చెందిన ఒక ఎమ్మెల్సీ తన భర్తను చంపడానికి రూ. 20 కోట్ల సుపారీ ఇచ్చారని ఆరోపించారు. తన భర్తకు ప్రాణ హాని ఉందని మీడియా ముఖంగా బహిరంగంగా ఆరోపించింది. ఈటల భార్య జమున ఆరోపణల అనంతరం ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈటలకు ప్రాణహానీ ఉందంటే తాను నమ్మనని అయినా తెలంగాణలో సుఫారి ఇచ్చి హత్యలు చేయించే సంస్కృతి లేదని చెబుతూనే.. అయినా ఈటలకు అటువంటి ఇబ్బంది ఉందంటే తప్పకుండా ఆయనను రక్షించుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఈటల భద్రత విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కేటీఆర్ ఆదేశించినట్లు తెలిసింది. అనంతరం పోలీస్ ఉన్నతాధికారి ఒకరు రెండు రోజుల క్రితం ఈటల నివాసంకు వెళ్లి పరిస్థితులను పరిశీలించి వచ్చారు. అనంతరం ప్రభుత్వానికి నివేదకను సమర్పించారు. ఈటెల భద్రతను పోలీసులు సమీక్షించి నివేదికను సమర్పించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈటలకు భద్రత పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈటలకు పెంచిన భద్రత నేపథ్యంలో 11 మంది భద్రతా సిబ్బంది ఆయన వెంట ఉంటారు. ఈ ఉత్తర్వులు శనివారం నుండే అమల్లోకి రానున్నట్లు పోలీస్ శాఖ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. తన భర్తను చంపేందుకు కుట్ర పన్నుతున్నారని ఆయన ప్రాణానికి హాని ఉందంటూ ఈటల రాజేందర్ భార్య జమున ఆరోపించడంతో భద్రత అంశాన్ని పరిశీలించి భద్రత పెంచుతూ పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుంది. ఇకపై ఈటల రాజేందర్‌కు వై ప్లస్ కేటగిరీతో 11 మంది భద్రతా సిబ్బంది ఉండనున్నారు.

## పొంగులేటీ పువ్వాడ మధ్య పొలిటికల్ వార్

(మొదటి పేజీ తరువాయి)

ఛైర్మన్ కోరం కనకయ్య అధికార పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. కనకయ్యతో పాటు ఆయన అనుచరులు, ఇల్లందు నియోజకవర్గవ్యాప్తంగా పలువురు నాయకులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పారు. మొత్తం 56 మంది సర్పంచ్‌లు, 26 మంది ఎంపీటీసీలు కారు పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. వీరంతా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. ఆదివారం ఖమ్మంలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించనుంది. ఈ సభకు రాహుల్ గాంధీ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్? రెడ్డి వెంట చాలామంది వెళ్లే అవకాశం కనిపిస్తోంది. జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య, పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం సీనియర్ నేత, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తెల్లం వెంకట్రావ్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మాజీ డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయ్ బాబు, మేకల మల్లిబాబు యాదవ్, రాష్ట్ర మార్క్ ఫెడ్ వైస్ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ వెంట ఉన్నారు. నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కూడా పొంగులేటి వెంట వెళ్తారని ప్రచారం జరుగుతోంది. వీరందర్నీ ఇంకా బీఆర్ఎస్ సస్పెండ్ చేయలేదు. వారే రాజీనామాలు చేస్తున్నట్లుగా ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా కొన్ని నియోజకవర్గాలకు తన తరఫున అభ్యర్థుల్ని కూడా ఖరారు చేశారు. తాను ఏ పార్టీలోకి వెళ్లినా వారందరికీ టిక్కెట్లు ఇప్పిస్తానని హామీ ఇచ్చా. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ చేరడంతో రెండు నియోజకవర్గాలు తప్ప..

అన్ని నియోజకవర్గాల బాధ్యతలూ ఆయనకే ఇస్తారన్న ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో చేరికలు భారీగా ఉండటం రాజకీయవర్గాలు సహజ పరిణామంగా చెబుతున్నాయి. మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావుకు అచ్చంపేట, గద్వాల, నాగర్? కర్నూల్, అలంపూర్, వనపర్తి, కొల్లాపూర్, మక్తల్ నియోజక వర్గాల్లో సొంత వర్గం ఉంది. 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్? తరఫున కొల్లాపూర్ లో పోటీ చేసిన జూపల్లి.. కాంగ్రెస్? అభ్యర్థి బీరం హర్ష వర్ధన్ ?రెడ్డి చేతిలో ఓడిపోయారు. హర్ష వర్ధన్?రెడ్డి గెలిచిన తర్వాత బీఆర్ఎస్?లో చేర్చుకోవడంలోనూ వీరిద్దరూ కీ రోల్? పోషించారన్న టాక్? ఉంది. జూపల్లి సస్పెన్షన్?కు గురి కావడంతో ఉమ్మడి జిల్లాలోని అసమ్మతి నేతలు ఆయనతో టచ్?లోకి వచ్చినట్టు తెలుస్తోంది. బీఆర్ఎస్?కు రాజీనామా చేసిన వనపర్తి జడ్పీ చైర్‌పర్సన్? లోక్‌నాథ్? రెడ్డి, పెద్దమందడి మేఘారెడ్డి, వనపర్తి కిచ్చా రెడ్డితో జూపల్లి అనుచరులు మాట్లాడారని, తమతో కలిసి కాంగ్రెస్ లో చేరనున్నట్లుగా తెలుస్తోంది.

## అధికారులు చెంచాగిరి విధనాలు మార్చుకోవాలి: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

చెక్ పోస్ట్‌లు ఏర్పాటు చేశారు. సభకు వెళ్లకుండా ప్రజలను అడ్డుకునేందుకే ఆ చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశారు. మీరు సభలు పెట్టుకోవచ్చు మేము పెట్టుకోకూడదా అని ప్రశ్నించారు. ఖమ్మం లో మరి దుర్మార్గం నేడు ఉదయం నుండి రేపు సాయంత్రం వరకు మంచి నీరు నిలిపివేశారు. ఇంత అన్యాయం ఎక్కడా లేదు. నేడు ఉదయం ఖమ్మం పట్టణంలో అన్ని చోట్ల పోస్టర్లు అంటించారు. మువ్వా విజయ్ బాబు నిన్ను చంపి శవాన్ని కూడా దొరక కుండా చేస్తాం అని పోస్టర్లు ఏర్పాటు చేశారు. ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారు. మీరు వాహనాలు ఆపినంత మాత్రాన సభకు రాకుండా ప్రజలు ఎవ్వరూ ఉండరు. ఇంత నీచాతి నీచంగా ఉంటుందా మీ పాలన. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న కార్యకర్తలు ఎన్ని ఇబ్బందులు వచ్చిన ధైర్యంగా ఉండండి. మీకు నేను ఉన్నాను నాకు మీటింగ్ ముఖ్యం కాదు. కార్యకర్తలకు ఎదైనా జరిగితే సభ కూడా జరగదని అన్నారు. నేను ఆ ఘటన స్థలానికి



చేరుకుంటా. కొందరు అధికారులు చెంచా గిరి విధానాలు మార్చుకోవాలని అన్నారు.

మీరు పింక్ డ్రెస్ వేసుకున్నారా అన్నట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు ఆ విధానాలు మానుకోవాలి. లేదంటే ఆ ఫలితం అనుభవించక తప్పదు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. కొంతమంది అధికారులు మనస్సాక్షి నీ దృష్టిలో పెట్టుకొని మీ విధులు నిర్వహించాలి. చంపుతారా ఎంతమందిని చంపుతారో చూద్దాం. రేపు నాకో నా కార్యకర్తలకో ఎదైనా జరగరానిది జరిగితే దానికి బాధ్యత సీఎం కెసీఆరే అని అన్నారు.

## ట్రిపుల్ ఆర్.. బీజేపీకి.. రాం.. రాం..!

(మొదటి పేజీ తరువాయి)

### రాజాసింగ్ సస్పెన్షన్ ఎత్తివేతపై ఉత్కంఠ

ఇక.. పార్టీలో గత ఎన్నికల్లో నేరుగా గెలిచిన ఏకైక నేత.. బీజేపీ నేతలు గొప్పగా చెప్పుకుం- టున్న ట్రిపుల్ ఆర్‌లోని మరో నేత.. గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ విషయంలోనూ బీజేపీ అధిష్టానం నాన్చుడు ధోరణి రాజాసింగ్ అనుచ రులకు నచ్చట్లేదని తెలుస్తోంది. ఓ వర్గంపై విమర్శలు చేసినందుకు ఆయనను సస్పెండ్ చేసిన బీజేపీ అధిష్టానం.. దాదాపు ఏడాది కాలం గా.. సస్పెన్షన్ కొనసాగిస్తోంది. అంతేకాకుండా.. సస్పెన్షన్ ఎత్తివేత విషయంలో ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో.. రాజాసింగ్ కూడా అసహనంతో ఉన్నట్లు సమాచారం. కొన్ని రోజుల క్రితం ఆయన చంద్రబాబు నాయుడు, ఎన్‌టీఆం 'లను పొగడ్తలతో ముంచెత్తడంతో.. ఆయన తెలుగుదేశం వైపు దృష్టి సారిస్తున్నారనే వార్తలు కూడా హల్‌చల్ చేశాయి. అయితే.. ఆ తర్వాత ఆయన ఆ వార్తలని కొట్టిపారేసినా.. ఎన్‌టీఆర్ అంటే తనకు ఎంతో అభిమానమని, తెలుగుదేశం పార్టీ తనకు రాజకీయంగా జన్మనిచ్చిన పార్టీ అని స్టేట్‌మెంట్ ఇవ్వడం గమనార్హం. దీంతో.. ఎన్నికల సమయానికి కూడా సస్పెన్షన్ కొనసా గించి.. టికెట్ ఇవ్వకపోతే.. ఆయన పార్టీ మారే అవకాశం ఉందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

### ఈటెల ఎపిసోడ్‌ను వాడుకుంటున్న బీఆర్ఎస్

ఇదిలా ఉంటే.. ఈటెల ప్రాణ హాని ఆరోప ణలు, బీజేపీ అధిష్టానం స్పందించని తీరును.. రాష్ట్రంలో అధికార బీఆర్ఎస్ తనకు అనుకూ లంగా వాడుకునేందుకు సిద్ధమైంది. ఈటెల రాజేందర్‌కు ప్రాణహాని ఆరోపణలపై వేగంగా దర్యాప్తు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించడం.. ఆయనకు ముప్పు ఉందనే ఫిర్యాదులో వాస్తవం ఉందని.. ఆయనకు ముప్పు పొంచి ఉందని డీసీపీ నివేదిక ఇవ్వడం.. ఆ వెంటనే ఈటెలకు వై సెక్యూరిటీ భద్రత కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం వంటి చర్యలతో.. ఈటెల ఎపిసో డ్‌ను బీఆర్ఎస్ క్యాష్ చేసుకుంటోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా.. కేటీఆర్ సైతం.. ఈటెల తనకు సోదరుడి లాంటి వాడని.. ప్రకటిం చడం గమనార్హం. అంతేకా కుండా.. ఈటెల తన కు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి నుంచి ప్రాణ హాని ఉందని చెప్పినా కూడా.. ఏ మాత్రం ఆలో చించకుండా.. ఆయ నకు వై సెక్యూరిటీ భద్రత కల్పించడం ఆసక్తికర పరిణామంగా మారింది. ఈ చర్యలతో బీజేపీలో పొసగలేకపోతున్న ఈటెల తో బీఆర్ఎస్ మైండ్ గేమ్ స్టార్ట్ చేసిందనే వార్తలు వినిపిస్తున్నాయి. పార్టీలు మారడం అంత సులువు కాదంటూ ఈటెల వ్యాఖ్యానిస్తున్నప్పటికీ.. ఆయన లో నెల కొన్న అసంతృప్తిని తమనకు అనుకూ లంగా మార్చుకోవాలని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం.

### సంస్థాగత మార్పులు జరిగితేనే

బీజేపీకి ట్రిపుల్ ఆర్‌గా గుర్తింపు పొందిన ముగ్గురు నేతలు దూరమవుతారనే వార్తలు ఒకవైపు వినిపిస్తుంటే.. మరోవైపు.. పార్టీలో సంస్థాగత మార్పులు జరిగితే ఆ ముగ్గురు పార్టీని వీడకపోవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటు న్నారు. ఈ క్రమంలో.. మరో రెండు, మూడు రోజుల్లో పార్టీలో మార్పులపై అధిష్టానం నిర్ణయం తీసుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. అంతేకా కుండా.. అనూహ్యంగా బండి సంజయ్‌కు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పిస్తారనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఇదే వాస్తవరూపం దాల్చితే బండికి బదులు కిషన్ రెడ్డికి అధ్యక్ష స్థానం కట్టబె డతారని.. ఆయనతో ఎవరికీ ఇబ్బంది ఉండదు అనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

మొత్తం మీద.. 'ట్రిపుల్ ఆర్‌లతో కేసీఆర్‌కు అసెంబ్లీలో ట్రిపుల్ ఆర్ సినిమా చూపిస్తాం. ట్రిపుల్ ఆర్‌ల దెబ్బకు కేసీఆర్ ఉక్కిరిబిక్కిరి అవు తారంటూ.. గొప్పగా చెప్పుకున్న బీజేపీ పార్టీ.. ఆ ట్రిపుల్ ఆర్ నేతలపై వ్యవహరిస్తున్న శైలి ఆసక్తి కరంగా మారింది. అంతేకాకుండా.. ఒకప్పటి కాంగ్రెస్ పార్టీ మాదిరిగా బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు తెలంగాణలో పార్టీకి చేటు చేస్తాయని.. అధిష్టానం వేగంగా స్పందించకపోతే.. పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటా యని.. మరిన్ని అసమ్మతి గళాలు వినిపిస్తాయని అంటున్నారు.

## అవినీతిలో చిన్న ఆధారమే లింగమనేని ఇల్లు

(మొదటి పేజీ తరువాయి)

నివాసం ఉంటున్న లింగమనేని గెస్ట్ హౌస్‌తోపాటుగా నారాయణ ఆస్తులను పాక్షికంగా జప్తు చేసేందుకు ఏసీబీ కోర్టు అనుమతించటం పై సజ్జల స్పందించారు. లింగమనేని ఇంటికి చంద్రబాబు అద్దె చెల్లిస్తే ఆధారాలు బయటపెట్టాలని సజ్జల రామకృష్ణా రెడ్డి సవాల్ చేశారు. చంద్రబాబుకు, లింగమనేనికి మధ్య ఏం ఒప్పందం జరిగిందో మీడియాకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఒక పరిశోధనా సంస్థ ప్రాథమిక ఆధారాలతోనే చంద్రబాబు ఉంటున్న నివాసాన్ని జప్తు చేసిందని ఆయన వివరించారు. ప్రాథమిక ఆధారాలను బట్టి సంతృప్తి చెందటం వల్లనే జప్తునకు కోర్టు అనుమతించిందని అన్నారు. పెద్ద నోరు పెట్టుకుని మాట్లాడితే అబద్దాలు నిజాలు అయిపోతాయి అన్నట్లుగా తెలుగు దేశం పార్టీ వ్యవహరిస్తోందని సజ్జల రామకృష్ణా రెడ్డి అన్నారు. కుంభకోణమే జరుగలేదంటూ బుకాయిస్తున్న తెలుగు దేశం ఎందుకు భయపడుతోందో చెప్పాలని అన్నారు. చంద్రబాబు తన హయాంలో లింగమనేని ఇల్లు ప్రభుత్వానికి ఇచ్చినట్లు చెప్పటం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఉన్నవి లేనట్లుగా ప్రచారం చేసి, నోరు ఉంది కదా అని ఏదొకటి మాట్లాడేస్తే సరిపోదని ఆయన హితవు పలికారు. చంద్రబాబుపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారంటూ తెలుగు దేశం నేతలు చేస్తున్న ప్రచారాలను సజ్జల రామకృష్ణా రెడ్డి ఖండించారు. రాజకీయ కక్ష సాధింపు చేయాలి అనుకుంటే జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కొక్కరిని కేసుల్లో ఇరికించి లోపల వేసి ఉండే వారని అన్నారు. అయితే తాము అలాంటి చర్యలకు పాల్పడాల్సిన అవసరం లేదని, తగిన ఆధారాల సేకరించిన తర్వాతే విచారణ జరుగుతోందని వివరించారు. స్కాం అనేది చంద్రబాబు తలలో పుట్టిన ఆలోచనల నుంచి వచ్చిందని విమర్శించారు సజ్జల. ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్ మెంట్ మార్పు చేసినట్లు ఆధారాలు స్పష్టంగా ఉన్నాయని, మొత్తం కుంభకోణంలో లింగమనేని ఇల్లు టిప్ ఆఫ్ ది ఐస్ బర్గ్ అని వ్యాఖ్యానించారు. అధికారంలో ఉన్న రోజుల్లో ఈ కుంభకోణంలో అప్పటి మంత్రి నారాయణ కూడా లింక్‌గా వ్యవహరించారని అన్నారు. అధికార దుర్వినియోగానికి ఈ కేసు నిఖార్సైన ఉదాహరణగా సజ్జల వ్యాఖ్యానించారు. చంద్రబాబు చేసిన స్కాంలు ఆధారాలతో సహా బయటకు వస్తాయని తెలిపారు. చంద్రబాబు నివాసం ఉంటున్న లింగమనేని గెస్ట్ హౌస్‌ను జప్తు చేయాలని సీఐడీ దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. లింగమనేని రమేష్ కు నోటీస్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. పిటిషన్‌ను అనుమతించడంతో ఇంటిని జప్తు చేసినట్లేనని భావిస్తున్నారు. ఇక లింగమనేని ఇంటిని అమ్మడం లేదా తనఖా పెట్టడం వంటివి చేయకూడదని న్యాయవర్గాలు చెబుతున్నాయి. కరకట్ట వద్ద గల లింగమనేని ఇంటి జప్తునకు అనుమతి కోరుతూ ఏపీ సీఐడీ దాఖలు చేసిన పిటిషన్ పై విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు విచారణాధికారి ఏఎస్పీ కోర్టుకు హాజరై వివరాలు సమర్పించారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు సీఐడీ పిటిషను అనుమతిస్తూ తీర్పు ఇచ్చింది.

## 20 నుంచి పార్లమెంట్ సమావేశాలు

(మొదటి పేజీ తరువాయి)

జరిగింది. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అధికారికంగా ట్వీట్ చేశారు. "పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జులై 20 నుంచి మొదలవుతాయి. ఆగస్టు 11వ తేదీ వరకూ కొనసాగుతాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్షాలు సభ సజావుగా సాగేలా చూస్తారని ఆశిస్తున్నాను. ఫలవంతమైన చర్చలు జరపాలని కోరుకుంటున్నాను"యూనిఫామ్ సివిల్ కోడ్ బిల్‌ని ఈ వర్షాకాల సమావేశాల్లోనే పార్లమెంట్‌లో ప్రవేశపెడతారని తెలుస్తోంది. విశ్వసనీయ వర్గాలు ఇదే విషయం చెబుతున్నాయి. జులైలో వర్షాకాల సమావేశాలు జరగనున్నాయి. అప్పుడే దీనిపై కేంద్రం తుది నిర్ణయం తీసుకుంటుందని సమాచారం. కేబినెట్ కమిటీ మీటింగ్‌లో డిసైడ్ చేస్తారని తెలుస్తోంది. ప్రస్తుతం అందిన సమాచారం ప్రకారం...%ఖఅఱటశీతీఎ జఱఙఱశ్రీ జశీసవ దీఱశ్రీశ్రీ% ని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి పంపనుంది. దీనిపై అందరి అభిప్రాయాలూ తెలుసుకుంటుంది. ఆ తరవాతే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. యునిఫామ్ సివిల్ కోడ్ (%ఖజజ%)పై కేంద్రం స్పీడ్ పెంచిన నేపథ్యంలో కాంగ్రెస్ కూడా కసరత్తులు మొదలు పెట్టింది. వర్షాకాలం సమావేశాల్లో ఈ బిల్‌ని ప్రవేశపెట్టేందుకు బీజేపీ సిద్ధమవుతోంది. అంతకు ముందు పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేసి దీనిపై డిస్కస్ చేయనుంది. అయితే...అటు కాంగ్రెస్ మాత్రం ఈ కోడ్‌ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

## బోనాల నిర్వహణపై మంత్రులు అల్లోల, తలసాని సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

అందజేయాలని అధికారులకు సూచించారు. బోనాలకు వచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీలు, అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆలయాల వద్ద క్యూలైన్లు, నీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఉత్సవాల నిర్వహణ, అలంకరణ, పూజ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇచ్చే నిధులను సకాలంలో ఆలయ కమిటీలకు మంజూరు చేయాలన్నారు. అమ్మవారి ఆలయాలను సుందరంగా తీర్చిదిద్దాలని, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించాలని తెలిపారు. సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పలు ఆలయాల వద్ద ప్రత్యేకంగా స్టేజీలు ఏర్పాటు చేసి ప్రత్యేక కళా బృందాలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. ఆలయాలో పాటు జంట నగరాల్లోని ప్రముఖ ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం పలు ప్రాంతాల్లో ఎల్ఈడీ స్క్రీన్ లతో పాటు లేజర్ షో ఏర్పాటు చేయాలని, బోనాలను విశిష్టతను తెలియజెప్పేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఐ అండ్ పీఆర్, పర్యాటక శాఖ అధికారులను అదేశించారు. ఈ సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, హైదరాబాద్ కలెక్టర్ అమయ్ కుమార్, దేవాదాయ, పర్యాటక, సమాచార, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### మహంకాళీ బోనాలకు మంత్రి ఇంద్రకరణ్‌కి ఆహ్వానం

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళీ దేవస్థానం ఆధ్వర్యం లో జరిగే బోనాల మహోత్సవాలకు రావాలంటూ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డిని ఆహ్వానించారు. ఈ మేరకు డా. బీఆర్. అంబేద్కర్ సచివాయంలో మంత్రి తలసాని నేతృత్వంలో ఆలయ కమిటీ, ఆలయ కార్యనిర్వహణాధికారి, అర్చకులు మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేశారు.

## శంషాబాద్ టూ నాగోల్ పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రారంభించిన తర్వాత మాట్లాడిన మంత్రి కేటీఆర్... దేశంలో ఏ నగరానికి లేని ప్రత్యేకత హైదరాబాద్ సొంతమని అన్నారు. హైదరాబాద్‌లోని ఔటర్ రింగ్ రోడ్డుపై మరో ఇంటర్ చేంజ్ అందుబాటులోకి వచ్చింది. శనివారం ఉదయం నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. గ్రేటర్ చుట్టూ 158 కిమీ మేర ఉన్న ఔటర్ రింగ్ రోడ్డుపై ఇప్పటివరకు 19 ఇంటర్ చేంజ్‌లు ఉండగా.. కొత్తగా మరో మూడింటిని ప్లాన్ చేశారు. నార్సింగి, కోకాపేట నియో పోలీస్, మల్లంపేట ప్రాంతాల్లో నిర్మిస్తున్నారు. ముందుగా నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌కు సంబంధించిన పనులన్నీ పూర్తి కావడంతో ట్రాఫిక్‌ను అనుమతిస్తున్నారు. నార్సింగి ఇంటర్ చేంజ్ నిర్మాణం వల్ల నార్సింగి, మంచిరేవుల, గండిపేట ప్రాంతాల ప్రయాణికులు ఓఆర్ఆర్ మీదుగా వారి గమ్యస్థానానికి వెళ్లేందుకు వీలుగా ఉంటుంది. అలాగే లంగర్ హౌస్, శంకర్ పల్లి నుంచి వచ్చే వారికి కూడా ఔటర్ రింగ్ రోడ్డు మీద వెళ్లేందుకు ఎంతో సులువుగా ఉంటుంది. నార్సింగి ఓఆర్ఆర్ ఇంటర్ చేంజ్‌ను ప్రారంభించిన అనం తరం మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ 'ఔటర్ రింగ్ రోడ్డుపై ఇది 20వ ఇంటర్ చేంజ్. డిసెంబర్ నెలలో మరొకటి అందుబా టులోకి వస్తుంది. సర్వీస్ రోడ్డులను విస్తరించాలని సీఎం చెప్పారు. ఔటర్‌పై రోడ్లు బావున్నాయి కాబట్టి 100 నుంచి 120కి స్పీడ్ పెంచాము. రాబోయే 2 ఏళ్లలో ఇక్కడి నుంచి ఎయిర్‌పోర్టుకు మెట్రో రైలు వస్తుంది' అని అన్నారు.'కరోనా వల్ల మూసి సుందరీకరణ చేయలేకపో యాము. మూసి మీద ఔటర్ లాగానే ఎక్స్‌ప్రెస్ వే కట్టాలని ఆలోచన చేస్తున్నాం. పది వేల కోట్లతో మూసి మీద 14 బ్రిడ్జిలు, స్కై వేలు నిర్మిస్తాం. మెట్రో రైల్‌ను విస్తరణ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. బీహెచ 'ఈఎల్ నుంచి మహేశ్వరం వరకు మెట్రో తీసుకురా బోతున్నాం. ఇండియాలో ఎక్కడలేని విదంగా మురికి నీరు శు ద్ధి చేయబోతున్నాం. మొదటి ప్లాంట్‌ను కోకపేటలో ప్రారం భిస్తున్నాం' అని కేటీఆర్ తెలిపారు'ఢిల్లీకి వెళ్లి కేంద్రాకి కొన్ని విజ్ఞప్తులు చేసాం. మెహదీపట్నంలో స్కై వాక్ ఏర్పాటు చేయా లని మొదలు పెట్టాం. పక్కనే ఉన్న ఆర్మీ భూములు అవసరం ఉన్నాయి. ఆ భూములపై కేంద్ర మంత్రిని అడిగాం. కొత్త లింక్ రోడ్స్ కావాలన్నాం. ప్రధాన మంత్రి రాష్ట్రానికి రబోతు న్నారని తెలిసింది.

## డబ్బులిచ్చి మరీ భర్త హత్య

(మొదటి పేజీ తరువాయి)

వెళితే..నల్గొండ పట్టణ శివారులోని మిషన్ కాంపౌండ్ దగ్గర రఘురాములు అనే వ్యక్తి హత్య జరిగింది. అతడి హత్యకు భార్యే కారణమని తేలింది. దేవరకొండ పోలీస్ కార్యాలయంలో డిఎస్పి నాగేశ్వర రావు ఈ హత్యకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. రఘురాములు స్టాంప్ వెండర్‌గా పనిచేస్తున్నాడు. నగరం లోని విష్ణు కాంప్లెక్స్‌లో కిడ్స్ వేర్ దుకాణం కూడా ప్రారంభించాడు. ఈ దుకాణం బాధ్యతను భార్య శ్రీలక్ష్మి చూసుకునేది. అటు ఉద్యోగం, ఇటు దుకాణం వదిలేసి రఘురాములు జల్సాలకు అలవాటుపడ్డాడు.. అప్పులు చేసుకుంటూ పోతున్నాడు.. తాగుడుకు బానిసగా మారడంతో భార్య దారుణనికి ఒడిగట్టింది భర్త ప్రవర్తన ఎప్పటికీ మారకపోవడంతో అతడిని అంతమొందిం చాలని భావించింది.. హైదరాబాదులో ఉంటున్న స్నేహితురాలి భర్తతో పరిచయం పెంచుకుంది. భర్తను చంపడం కోసం అతడి సహాయం కావాలని కోరింది. దీనికోసం అతనితో ఇంస్టాగ్రామ్ కాల్‌లో మాట్లాడేది. అలా చిలక రాజు అరుణ్ అనే అతనితో భర్తను చంపడం కోసం రూ.5 లక్షలకు సుపారి మాట్లాడుకుంది.. ప్లాన్ ప్రకారం మద్యంలో నిద్ర మాత్రలు కలిపించింది.. ఆ తర్వాత కదలకుండా చేసి రఘురాములు నోట్లో, ముక్కులో అరుణ్ సైనేడ్ పోశాడు. దీంతో రఘురాములు ఊపిరాడక చనిపో యాడు. ఆ తర్వాత అక్కడి నుంచి హైదరాబాద్‌కు పారిపోయారు. రాత్రి 10 గంటల సమయంలో శ్రీలక్ష్మికి ఇన్స్టాగ్రామ్ కాల్ చేసి నీ భర్తను హత్య చేశామని అరుణ్ చెప్పాడు. రఘురాములు హత్య విషయంలో దర్యాప్తు చేస్తున్న పోలీసులు భార్యను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా అసలు విషయం చెప్పింది.. పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.. ఈ ఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

## సీఎం రిలీఫ్ ఫండ్‌లో అవినీతి, కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

పాల్పడిన వారిని అరెస్టు చేయడానికి సీఐడీ రంగం సిద్ధం చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎమ్ఆర్ఎఫ్ పథకంలో నకిలీ బిల్లులు బయటపడటంతో గతంలో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. సంబంధిత అధికారుల పరిశీలనలో నకిలీ బిల్లులు బయటపడటంతో విషయం ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. దీంతో కేసును సీరియస్‌గా తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశిం చింది. ఇందుకు సంబంధించి ఖమ్మం, మిర్యాలగూడలో నకిలీ బిల్లులు వెలుగులోకి రావడంతో సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల నుంచి వచ్చిన దరఖా స్తుల్లోనూ నకిలీ పత్రాలున్నట్లు గుర్తించిన అధికారులు సీఐడీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీఎస్ లో నమో దైన కేసును సీఐడీకి బదిలీ చేయాలని పోలీస్ ఉన్నతా ధికారులు నిర్ణయించారు. ఈ స్కాంపై గత ఏప్రిల్లో సైఫా బాద్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదుపై విచారణ చేపట్టారు. ఇందులో ఇప్పటికే నాలుగు కేసులు నమోదు చేసిన సీసీఎస్ నలుగురి అరెస్ట్ చేసింది. అయితే సీఎంఆర్ఎఫ్‌లో రాష్ట్రవ్యాప్తంగా అవినీతి జరగడంతో ఈ కేసును సిఐడికి బదిలీ చేశారు. మిర్యాలగూడలో మొదట వెలుగు చూసిన స్కాంలో తప్పుడు బిల్లులు, నకిలీ రోగులను సృష్టించి సిఎం రిలీఫ్ ఫండ్ కొట్టేసే ప్రయత్నం చేశారు. నకిలీ ఆధార్ కార్డు, రేషన్ కార్డు తో చికిత్స పొందినట్టు నకిలీ బిల్లులను తయారు చేశారు. ఈ ముఠా ఎమ్మెల్యే సిఫార్సు లేఖలను వాళ్ల పీఏలు మంజూరు చేస్తూ ఉండడంతో అవినీతి జరగడానికి మార్గం సుగమం అయింది. అయితే బిల్లుల పై అనుమానం రావడంతో సీఎం రిలీఫ్ ఫండ్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ స్కామ్ లో హాస్పటల్స్ సిబ్బంది, ప్రజాప్రతినిధుల పిఏలది కీలకకళపాత్రగా ఉన్నట్టు సీఐడీ అధికారులు గుర్తించారు. ఈ స్కాం ఒకటి, రెండు జిల్లాలకు పరిమితం కాకుండా.. రాష్ట్రవ్యాప్తంగా పలుజిల్లాల్లో జరిగినట్టు సిఐడి గుర్తించింది.

## తెలుగు రాష్ట్రాల్లో రీ ఫండ్ స్కామ్

(మొదటి పేజీ తరువాయి)

ఐటీశాఖ నుంచి పలువురు రీఫండ్ పొందినట్లుగా వెలుగులోకి తెచ్చారు ఐటీ అధికారులు. ఈ స్కామ్‌లో చార్టెడ్ అకౌంటెంట్లు కీలకంగా వ్యవహరించారని ఐటీ శాఖ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యో గులు భారీగా లబ్ధి పొందినట్లు అనుమానిస్తు న్నారు. ఇంకా వందల మందిని ఐటీ ఆఫీస్‌కి పిలిచి మరీ విచా రించారు అధికారులు. హైదరాబాద్‌లో 8 ప్రాంతాల తోపాటు.. ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, రాజ మండ్రి, అమలాపురం, తిరుపతి, గుంటూరు ప్రాంతాల్లో సోదాలు చేశారు. ట్యాక్స్ రీఫండ్ పేరుతో కోట్లలో స్వాహా చేసినట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. ఆదాయపు పన్ను శాఖలో భారీగా నిధులు స్వాహా చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు ఐటీ అధికారులు. సోదాలు పూర్తయితే ఎక్కడెక్కడ.. ఎవరెవరు.. ఎంతెంత మేర కుంభకోణం చేశారో తెలియనుంది.

# టీ డయానాస్టిక్ ద్వారా 57 లక్షల మందికి 10 కోట్ల వైద్య పరీక్షలు నిర్వహించాం

- హైదరాబాద్ లాగా మారుమూల ప్రాంతాల వరకు ఒకే రకమైన వైద్య సేవలు అందాలి
- వైద్యులకు ప్రపంచ డాక్టర్స్ డే శుభాకాక్షలు
- డయోగ్నిస్టిక్ కేంద్రాల ద్వారా 134 వైద్య పరీక్షలు
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు



**కరీంనగర్, జులై 01 (వాయిస్ టుడే):** హైదరాబాద్ లో అందిస్తున్నట్లుగానే మారుమూల ప్రాంతాలలో సైతం సర్కారు దవాఖానాల ద్వారా నాణ్యమైన వైద్య సేవలను అందించాలనేదే రాష్ట్ర ముఖ్య మంత్రి కెసిఆర్ లక్ష్యమని, ఆ దిశగా రాష్ట ప్రభుత్వం కృషిచేస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరిష్ రావు తెలిపారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా నూత`నంగా ఏర్పాటు చేసిన 8 పాథలజీ, 16 రేడియోలజి కేంద్రాలను ఆన్లైన్ ద్వారా వర్చువల్గా ప్రారంభించారు. ఈ సందర్భం గా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు శుభాకాంక్షలను తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ అనంతరం రాష్ట్రంలోని వైద్యఆరోగ్యశాఖ వైభవాన్ని పెంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు శనివారం 8 పాథలజీ 16 రేడియాలజీ ల్యాబ్ లను ప్రారంభించుకుంటున్నామని ప్రతి జిల్లాలో పాథలజీ, రేడియాలజీ ల్యాబ్ లను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. హైదరాబాదులో అందే నాణ్యమైన వైద్య సేవలు మారుమూల ప్రజలకు సైతం అందే విధంగా తీసుకువచ్చామని మంత్రి అన్నారు. పేదలు వైద్య పరీక్షలకయ్యే ఖర్చులకు భయపడి వెనకడుగు వేయకుండా, వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందించి వారిని ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలంటే వ్యాధిని ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వం దయాగ్నోస్టిక్ కేంద్రాలను అందుబాటులోకి తీసుకువచ్చి ఉచితంగా 57 రకాల వైద్య పరీక్షలను అందించగా, 77 నూతనంగా పరీక్షలను కలుపుకొని మొత్తం 134 రకాల వైద్య పరీక్షలను అందించడం జరుగుతుందన్నారు. వైద్యపరీక్షల కొరకు ప్రైవేటు డయోగ్నిస్టిక్ కేంద్రాలను ఆశ్రయించడం ద్వారా 1000 రూపాయల నుండి 10వేల వరకు అయ్యే ఖర్చు, తెలంగాణ డయోగ్నస్టిక్ కేంద్రాల ద్వారా అటువంటి పరికరాలతో పూర్తి ఉచితంగా అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలతో పాటు బస్తిదవాఖానాలో వైద్య పరీక్షల కొరకు సేకరించిన నమూనాలను డయోగ్నోస్టిక్ కేంద్రాలకు తరలించి, 24 గంటల్లో వైద్యునికి మరియు పేషెంట్ సెల్ ఫోన్ లకు రిపోర్టులను పంపించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఉచితంగా 134 రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎకైక రాష్టం తెలంగాణ మాత్రమే నని అన్నారు . వైద్య విధానంలో చేపడుతున్న అభివృద్ధితో ప్రజల్లో ప్రభుత్వ వైద్యసేవలపై మరింత నమ్మకం బలపడనుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వైద్యపరంగా అనుసరిస్తున్న విదానాలను నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ %ఙ% హెల్త్కేర్ ప్రొవైడర్స్ (%చీూదీ౧%) గుర్తింపును సంపాదించుకోవడం జరిగిందన్నారు. తల్లి జన్మనిస్తే, డాక్టర్లు పునర్జన్మనిస్తారని, అలాంటి డాక్టర్లు కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో అత్యుత్తమ సేవలను అందించారని గుర్తుచేశారు. దేశంలో పేదలకు మేరుగైన వైద్య సహాయం అందేలా కృషిచేస్తున్న ఎకైక రాష్టం తెలంగాణ మాత్రమేనని అన్నారు. ఆరోగ్య తెలంగాణ దిశగా ప్రభుత్వం ప్రవేశపెడు తున్న ప్రతి పథకం ప్రజలకు తెలిసేలా, ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు కృషిచేయాల న్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి మంగళవారం నిర్వహిస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని, ఓపి, డయోగ్నిస్టిక్ కేంద్రాల సేవలను ప్రతిఒక్క ఆరోగ్య కార్యక్రమాన్ని సమీక్షించాలన్నారు. ప్రతి గర్భిణికి రెండు సార్లు న్యూట్రిషియన్ కిట్ లను అందించేలా చూడడంతో పాటు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు జరిగేలా చూడాలని, గతంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 30శాతంగా ఉన్న ప్రసవాల సంఖ్య 70శాతానికి చేరుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అవతరణ అనంతరం టీ దయానాస్టిక్ ద్వారా57 లక్షల మందికి 10 వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని తెలిపారు. కరీంనగర్ నగర మేయర్ వై. సునీల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ డయోగ్నిస్టిక్ కేంద్రం ద్వారా గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో 2లక్షల 45వేల మందికి వివిధ రకాల పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో గతంలో రెండు ప్రైమరి హెల్త్ సెంటర్లు మాత్రమే ఉండగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం 4 ప్రైమరి హెల్త్ సెంటర్లు, 4బస్తిదవాఖానాలనుగా అభివృద్ధి పరుచుకొవడం జరిగిందన్నారు. డయోగ్నిస్టిక్ కేంద్రాల ద్వారా నిర్వహిస్తున్న 57 పరీక్షలను 134 కు పెంచుకోవడం ద్వారా రానున్న రోజుల్లో మరిన్ని అద్భుతమైన వైద్య సేవలను ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందించుకోగలమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందిస్తున్న వైద్య సేవలను ప్రజలకు క్షేత్రస్థాయిలో అందేలా కృషిచేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, నగర మేయర్ వై. సునీల్ రావు ఇన్చార్జి జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్, దయోగ్నిస్టిక్ కేంద్రాల ద్వారా నిర్వహించిన వైద్య పరీక్షల రిపోర్టులను అందజేసి, ప్రపంచ డాక్టర్స్ డే సందర్భంగా జిల్లా ప్రధాన ఆస్పత్రిలో కేక్ కట్ చేశారు. వైద్యులను, సిబ్బందిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, జిల్లా ఇంచార్ట్ కలెక్టర్ గరిమా అగర్వాల్, జిల్లా వైద్యాదికారి లలితాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ కిషన్ ప్రసాద్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాః లక్ష్మీనారాయణ, ఆర్.ఎం.ఓ జ్యోతి, అడిషనల్ ఆర్.ఎం.ఓ నవీన తదితరులు పాల్గోన్నారు.

## మా భూమి మాకు ఇవ్వండి మాకు న్యాయం చేయండి...



**జూబ్లీహిల్స్ జులై 01 (వాయిస్ టుడే):** ఎర్రగడ్డ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని మీడియా సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో వారు మాట్లాడుతూ ,,వారు చూపిస్తున్న సర్వేనెంబర్ కున్న పొజిషన్ లో సర్వేనెంబర్ కు వ్యతియాసము ఉందని గ్రహించాలి ..అలాగే బౌండరీస్ కూడా సరిపోవట్లేదని పొజిషన్లో ఉన్న వాళ్లు ఆరోపిస్తున్నారు ప్రభుత్వ అధికారులకు తప్పుతువ్వ పట్టిస్తున్నారని సమావేశంలో సురేష్ బాబు భాస్కర్ మునవర్ మాట్లాడుతూ తాము 2006 లో ఉస్మాన్ వద్ద నుండి 1200 గజాల తీసుకున్నామని తెలిపారు మహమ్మద్ గౌస్ అనే వ్యక్తి బాలయ్య అనే వ్యక్తి పేరుమీద తప్పుడు పత్రాలు సూచించి భూమి మాది అంటూ ప్రతిసారి భూమి మీదకు వచ్చి మాకు ఇబ్బంది గురి చేస్తున్నారని ఇలాంటి ఇబ్బంది పెడుతున్న వారిపై అధికారులకు మరియు పోలీసులకు దృష్టికి తీసుకెళ్ళాను అని మీడియా ద్వారా తెలియజేశారు ఇలాంటి ఇబ్బంది పెడుతున్నారని వారు ఆరోపించారు.

## ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరు డిగ్రీ విద్యార్థుల మృతి





**బోడుప్పల్, జులై 01(వాయిస్ టుడే):** మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భూమా సాయి కుమార్ (22) అనిత (20) వీళ్ళు ఇద్దరు క్లాస్ మేట్స్ మిత్రులు బోడుప్పల్ జాన్నవి డిగ్రీ కాలేజీ లో డిగ్రీ విద్యార్థులు వీళ్ళు దర్శనర్థం సంగి టెంపుల్కి వెళ్లి వస్తున్న సమయంలో ప్రతాప్ సింగారం డబుల్ బెడ్రూమ్ ఇండ్ల దగ్గర బస్సును డి కొట్టి అక్కడి కక్కడే చనిపోవడం జరిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

## తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారు

రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.



**కూకట్పల్లి జులై 1(వాయిస్ టుడే):** రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలకు కుటుంబ పాలనపై నమ్మకం పోయిందని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. శనివారం బిజెపి భరోసా యాత్ర లో భాగంగా 32'వ రోజు కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో ఇంటి గడపగడపకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో స్థానిక బిజెపి కార్యకర్తలు మరియు ప్రజల యొక్క మద్దతుతో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని డివిజన్ పరిధిలోని బూత్ నంబర్ 46, 47 వినాయక నగర్, గడ్డి చేను మరియు రాజు కాలనీ లోని విజయ మెడికల్ హాల్ వరకు గడపగడపకు నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సేవా సూపరిపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల వివరాలున్న కరపత్రాన్ని ప్రజలకు అందజేసి ఆ పథకాల యొక్క వివరాలను తెలియజేస్తూ అదేవిధంగా పథకాల ద్వారా లబ్ధి పొందినటువంటి లబ్ధిదారులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ లో ప్రజలు అధికార మార్పు కోరుకుంటున్నారని, ఈ ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయారని అదేవిధంగా కేంద్రంలో ఉన్నటువంటి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి స్వచ్ఛందంగా మద్దతు పలుకుతున్నారని కచ్చితంగా మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ అవకాశం ఇస్తూ రాష్ట్రంలో కూడా బిజెపిని గెలిపిస్తారని కూకట్ పల్లిలో కూడా ప్రజలు బిజెపి వైపు మొగ్గ చూపుతున్నారని, కచ్చితంగా నియోజకవర్గంలోని ప్రతి నాయకుడు కార్యకర్తలు అందరం కలిసికట్టుగా పనిచేసి పార్టీని విజయ పదంలోకి తీసుకొస్తామని తెలియజేశారు. ప్రజల మద్దతు ఆశీర్వాదం తమకు ఈసారి కచ్చితంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పాదయాత్ర సమయంలో గడపగడపకు చేరుతూ ప్రజలతో మమేకమై అందరి అభిమానాన్ని పొందుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హర్షణ పల్లి సూర్యారావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి సురేందర్ రెడ్డి , జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కల్పన, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మధు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ , డి.వెంకట శేనారెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, ఓబీసీ మూర్చ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎడ్ల అనిల్ కుమార్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కోట్ల నాయక్, బీజేవైఎం నాయకులు పద్మారావు, సీనియర్ నాయకులు అశోక్ గారు, ఇంద్రసేన, బీజేవైఎం సమంత్ గౌడ్, సందీప్ డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల ప్రింట్ మీడియా నూతన కమిటీ నియామకం




**మేడిపల్లి, జూలై 1 (వాయిస్ టుడే ప్రతినిధి):** మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండల ప్రింట్ మీడియా(టీయూడబ్ల్యూజే-ఐజేయు) నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ మేరకు శనివారం మేడిపల్లి సంపూర్ణ హెూటల్లో జరిగిన సీనియర్ పాత్రికేయుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మేడిపల్లి మండల ప్రింట్ మీడియా నూతన అధ్యక్షులుగా లెల్లపాటి నర్సింహారెడ్డి (నమస్తే తెలంగాణ) ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా చిలుకూరి సుదర్శన్ (ఈనాడు), ప్రధాన కార్యదర్శిగా ఉప్పలోజు రవిచంద్ర (నమస్తే తెలంగాణ), కోశాధికారిగా అరికట్ల వెంకటేశ్వర్లు (సాక్షి), గౌరవాధ్యక్షులుగా సంకూరి మురళి (ఆంధ్రప్రభ), సలహాదారులుగా వెల్లంకి జయపాల్ రెడ్డి (నేడు), సంయుక్త కార్యదర్శిగా చిలువేరు వేణు (తెలంగాణ కేసరి), గౌరవ కార్యవర్గ సభ్యులుగా దొంతుల రాజిరెడ్డి (ఆంధ్రజ్యోతి), జున్ను శ్రీనివాస్ గౌడ్ (ప్రజాతంత్ర), వర్దెల్లి రవీందర్ గౌడ్ (సాక్షి) తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక-య్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందజేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు



**కూకట్పల్లి : జులై 1(వాయిస్ టుడే):** బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని శివశక్తినగర్ లో వేస్తునటువంటి సీసీ రోడ్ పనులను మాజీ కార్పొరేటర్ మరియు సీనియర్ నాయకులు పగుడాల బాబురావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులను వేగవంతం చేయడంతోపాటు నాణ్యత ప్రమాణాలను ఉల్లంఘించకుండా పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్ కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు నవీన్ కుమార్, కృష్ణ రెడ్డి, అశోక్ కుమార్, మదు, గోపాల్ శర్మ, వేణు గోపాల్, ఎన్వి రావు, వెంకట్, వినయ్ గుప్త, సురేష్, లలిత్, మని, నాగభూషణం, శివ రెడ్డి, పవన్, శ్రీనివాస్, ముబరక్ పాష, శ్రీను, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



**హైదరాబాద్, జులై 1(వాయిస్ టుడే):** డాక్టర్స్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనత్ నగర్ టీం లో ఉన్న లయన్స్ క్లబ్ మెంబర్లు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నా చిన్నారులకు యన్ మ్ జె ఆసుపత్రిలో శనివారం లయన్ డాక్టర్ ప్రపులారెడ్డీ అధ్వర్యంలో లయన్ పర్వత సతీష్ కుమార్ పటేల్, లయన్ రాంభూపాల్ రెడ్డి లయన్ రాజేశ్వర్ పండ్లు పంపిణీ చేసి, రక్తదానం నిర్వహించారు. అనంతరం వైద్యులను శాలువాలతో సన్మానించి మొక్కలు నాటారు.

## తేళ్ల హరికృష్ణను సన్మానించిన ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



**కూకట్పల్లి, జులై 1(వాయిస్ టుడే):** తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన తేళ్ల హరికృష్ణను అభినందిస్తూ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మన్ ప్రేమ్ కుమార్, గంధం రాజు, మూసాపేట్ కార్పొరేటర్ మహేందర్, సతీష్ కుమార్, అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు హరికృష్ణను కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ హరి కృష్ణ ను ఇలాంటి పదవులు మరెన్నో అధిరోహించాలని, భవిష్యత్తులో మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని, ఆ భగవంతుడు ఆశీర్వాదాలు మీకు ఎల్లవేళలా ఉండాలని వారుకోరారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుతాడి రాములు కు ఘన సన్మానం...

ఫతే నగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**ఫతేనగర్, జులై 1(వాయిస్ టుడే):** కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా కుతాడి రాములు బాధ్యతలు చేపట్టినందుకు శనివారం ఫతే నగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులతో కూతడి రాములు ను మర్యాదపూర్వకంగా కలసి శాలువా తో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ సభ్యులు సమన్వయంతో ముందుకు సాగుతూ, రైతులు, వ్యాపారవేత్తల సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ సూచించారు. దేశంలో వినూత్న ఒరవడితో రైతుబంధు పథకం ప్రవేశపెట్టి రైతుకు పంట పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు, ఏడాదికి 65 లక్షల మంది రైతులకు ఎకరాకు 10 వేలు పంటపెట్టుబడినీ సాయంగా సీఎం కెసిఆర్ అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రాష్ట్రంలో సమగ్ర వ్యవసాయాభివృద్ధికి సర్కారు అహర్నిశలు కృషిచేస్తోంది. బీడుబారిన వ్యవసాయ భూమికి ప్రభుత్వం కల్పించిన సాగు నీటి వసతితో సస్యశ్యామలంగా మారింది తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర సర్కారు దళిత బంధు, రైతు బంధు, రైతు బీమా వంటి అనేక పథకాలు అమలు చేస్తూ రైతులకు పెద్దపీట వేస్తుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, అఫ్జల్, శివశంకర్ గౌడ్, బస్వరాజ్, బద్రి, శంకర్, విశ్వనాథ, యాదగిరి, వీరేశం గుప్త, శేఖర్ గట్ల, కంచి రాజ్ కుమార్, సాయినాథ్, సాయి కిరణ్, రవి, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
ఆదివారం 2 జూలై 2023



## శ్రీ శనైశ్చర స్వామివారిని దర్శించుకున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్

శని త్రయోదశి సందర్భంగా శ్రీ త్రిశక్తి హనుమాన్ దేవస్థానంలో వేంచేసిన శ్రీ శనైశ్చర స్వామివారిని దర్శించుకున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ బండి సంజయ్ కి సాదర స్వాగతం పలికిన యుగ తులసి చైర్మన్ కె శివ కుమార్. ఈసందర్భంగా గోవధ నిషేధంపై తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పు గురించి వివరించి ఆగస్ట్ 2వ తేదీన జరిగే కోర్టు విచారణలో గోవుకి న్యాయం జరిగే విధంగా బీజేపీ పార్టీ నుండి మద్దతు ప్రకటించాల్సిందిగా శ్రీ శివ కుమార్ శ్రీ బండి సంజయ్ ని కోరారు. గోవుని జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ టీటీడీ ఆధ్వర్యంలో తిరుపతి లో జరిగిన గో మహా సమ్మేళనంలో స్వామీజీలు పీఠాధిపతులు సంతకాలు చేసిన వినతి పత్రాన్ని శ్రీ బండి సంజకీ ఇచ్చి ప్రధాని నరేంద్ర మోదీజీ కి అందజేయాల్సిందిగా శివకుమార్ విజ్ఞప్తి చేశారు. బండి సంజయ్ వెంట మాజీ శాసన సభ్యులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ బీజేపీ అధికార ప్రతినిధి రాణి రుద్రమ తదితరులున్నారు.



## బిఆర్ఎస్ బలోపేతంకై మొక్కులు

బిఆర్ఎస్ జాతీయ అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర సీఎం కలవకుంట్ల చంద్రశేఖర రావు భారత్ దేశ అభివృద్ధి కోసం స్థాపించిన (భారత రాష్ట్ర సమితి). బిఆర్ఎస్ పార్టీ (ఆంధ్రప్రదేశ్లో) ఏపీ అధ్యక్షులు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బలోపేతం కావాలన్న ఉద్దేశంతో తిరుపతికి చెందిన రాష్ట్ర నేత ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా నాయకులు కల్లూరు బాలసుబ్రమణ్యం , బెల్లంకొండ సురేష్ , జ్ఞానేశ్వరి , సాయి కుమార్ , రాజేంద్ర తదితరులు అలిపిరి పాదాల మండపం వద్ద టెంకాయలు కొట్టి , పూజలు చేసి కెసిఆర్ తిరుగులేని శక్తిగా ఎదగాలని శనివారం ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆర్ జి. 1. 2023-24 సంవత్సరానికి 43,80,000ల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం: జీఎం చింతల శ్రీనివాస్..!



గోదావరిఖని(వాయిస్టుడే న్యూస్) సింగరేణిలో ఆర్ జీవన్ జీఎం చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆర్.జి 1 ఏరియాలో జూన్ మాసంలో 3,17,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యంకు గాను 3,41,250 టన్నులతో 107% ఉత్పత్తి సాధించామని తెలిపారు. అదే విధంగా 2023-24 సంవత్సరంకు ఆర్ జి 1 ఏరియాకు 43,80,000 ల.టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్ధేషించటం జరిగిందని జియం తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా జీడికే 5 ఓపెన్ కాస్ట్ ఉపరితల గనిలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగ కుండా తగు చర్యలను చేపట్టటం జరుగుతుందని, క్వారిలో వర్షపు నీటిని తరలించుటకు హై కెపాసిటీ మోటార్లను ఏర్పాటు చేశామని జీఎం తెలిపారు. బొగ్గు రవాణా పట్ల ప్రత్యేక శ్రద్ద వహిస్తున్నామని, అర్.జి.1 ఏరియాకు నిర్ధేహించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు కలిసి కట్టుగా పని చేస్తున్నామని తెలిపారు. ఉద్యోగులు అందరూ రక్షణతో విధులు నిర్వహించు విధంగా రక్షణ పట్ల అవగాహన కల్పించటం జరుగుతుందని జీఎం తెలిపారు.




## ఘనంగా స్టేట్ బ్యాంక్ డే వేడుకలు...!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్): ఈరోజు స్థానిక లక్ష్మీ నగర్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా SBI లక్ష్మీ నగర్ బ్రాంచ్ మేనేజర్ ప్రవీణ్, ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ డే వేడుకలను స్టేట్ బ్యాంక్ డే కేకును ఖాతాదారుల చేతుల మీదుగా వేడుకలు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో మేనేజర్ మాట్లాడుతూ వినియోగదారులకు ఎలాంటి సమస్యలు ఉన్న వారికి చేదోడు వాదోడుగా ఉండి ఖాతాదారులకు అహర్నిశలు కృషిచేసి స్టేట్ బ్యాంక్ వినియోగదారులను మీరు కూడా మా స్టేట్ బ్యాంకు గురించి బయటి వారికి చెప్పు బ్యాంకు ను లాభాలను తీసుకురావాలని వినియోగదారులు ముద్ర లో ఉన్నటువంటి లోన్స్ తీసుకొని బ్యాంకుకు లాభాలు తీసుకోవచ్చు మీరు కూడా వినియోగించుకోగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఫీల్డ్ ఆఫీసర్ రణధీర్ కుమార్, అకౌంటెంట్ శ్రీనివాస్, మల్యాల అంజయ్య, అధిక సంఖ్యలో బ్యాంకర్స్ వినియోగదారులు పాల్గొన్నారు.

## నగరంలో ఫుట్ పాతులను కబ్జా చేస్తున్న పట్టించుకోని మున్సిపల్ కమిషనర్, అధికారులు

**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు**

కరీంనగర్ జూలై 01(వాయిస్ టుడే ): కరీంనగర్ నగరంలో స్మార్ట్ సిటీ నిధుల పేరిట కోట్ల రూపాయల వ్యయంతో నగరంలోని ప్రధాన దారులన్నింటిని ఫుట్ పాత్ లు నిర్మించి వేశారని కానీ ఫుట్ పాత్ లు కొందరి వ్యాపారస్తులకు ఇవి ఒక వరంలా మారాయని షాప్ల ముందు అందంగా తీర్చిదిద్దాయి తప్ప ప్రజలకు ఏమాత్రం ఉపయోగకరంగా లేవని ఫుట్ పాత్ లపైకి వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పిన మునిసిపల్ అధికారులు ఎక్కడ ఉన్నారని సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు విమర్శించారు. కరీంనగర్ నగరంలోని ప్రధాన కూరగాయల మార్కెట్ టవర్ సర్కిల్, గంజ్ ప్రాంతాలు పూర్తిగా వ్యాపారస్తులు తమకు ఇష్టం వచ్చినట్లు కబ్జా చేశారని దీనిని చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ప్రజలు నడక కోసం కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన ఫుట్ ఫాత్ లు ఏమాత్రం ఉపయోగపడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు

# పెద్దపల్లి ప్రభుత్వసుపత్రిలో డయాగ్నోస్టిక్ కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) పెద్దపల్లి అందరికి వైద్య సేవలు అందుబాటు లోకి తీసుకు వచ్చిన తెలంగాణ ప్రభుత్వం శనివారం నాడు నూతనంగా 19 జిల్లాల్లోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో డయాగ్నస్టిక్స్ సెంటర్లు ప్రారంభించింది. పెద్దపల్లి జిల్లాకేంద్ర ప్రభుత్వాసుపత్రి లో రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ డయాగ్నస్టిక్స్ కేంద్రం ప్రారంభించారు. కొవిడ్ సహా 134 రకాల వైద్య పరీక్షలను ఫ్రీగా చేయనున్నారు. ఈసీజీ, డిజిటల్ ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, 2డీ ఎకోతో పాటుగా..ఇతర పరికరాలను అందుబాటులోకి తీసుకు వచ్చారు.. గతంలో హైదరాబాద్ కేంద్రంగా మారిన వైద్య సేవలను జిల్లా కేంద్రాలకు విస్తరింప చేయడం జరిగిందని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మొబైల్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, జిల్లా కలెక్టర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.





## పోడు భూమి పట్టాలు పంపిణీ

పెద్దపల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) తెలంగాణ రాష్ట్రం పోడు భూమి పంపిణీ కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లాలో అర్హులైన లబ్ది దారులకు రాష్ట్ర సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ పోడు భూముల పట్టాలు అందజేశారు. శనివారం నాడు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లబ్ది దారులకు మంత్రి పట్టాలు అంద చేశారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు, జిల్లా కలెక్టర్ సంగీత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిగురుమామిడిలో ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం



చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చిగురుమామిడి లో డా. బిదన్ చంద్ర రాయ్ జయంతి మరియు వర్ధంతిని పురస్కరించుకుని మన భారత దేశంలో జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నది... ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు, వైద్య సిబ్బందితో కలిసి ఒపి పేష%శీ%ట్లకు పండ్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు. హాస్పిటల్లో కాంటిగజేన్ వర్కర్ స్వరూపకి మరియు దినసరి కూలీ ఎల్లయ్యకి బట్టలు పంపిణీ చేశారు. వైద్యో నరాయణో హరి - వైద్యుడు దేవునితో సమానం అని అంటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య వృత్తిని నిర్వహిస్తూ పేద ప్రజలకు సేవచేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్య క్రమంలో మండల వైద్యాధికారి డా. ధర్మ నాయక్, పల్లె దావాఖాన వైద్యులు డా. కార్తీక్, డా. ప్రత్యూష, డా. లక్ష్మి ప్రసన్న, డా. మాధురి, డా. నిర్మల, డా. సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ప్రదాతలు వైద్యులు: యాదగిరి శేఖర్ రావు



కరీంనగర్, జూలై 01( వాయిస్ టుడే): వైద్యవృత్తి అతి పవిత్రమైందని, వైద్యుల వద్దకే రోగులు వస్తారని, వారికి సరైన వైద్యచికిత్స చేసి సమాజ ఆరోగ్యానికి ప్రాణం పోస్తున్నారని ప్రముఖ ఈఎన్టీ వైద్యులు డా: సిహెచ్ రమణాచారి అన్నారు. శాతవాహన లయన్స్ క్లబ్ సౌజన్యంతో కేశవ ఈఎన్టీ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన "జాతీయ వైద్యుల దినోత్సవం"లో అతిధిగా మాట్లాడుతూ ప్రముఖ వైద్యులు డా బి సి రాయ్ జన్మదినం సందర్భంగా జాతీయ వైద్యుల దినం జరుపుకుంటున్నామని, వారి జీవిత విలువలకు పట్టం కడుతూ వైద్య సమాజం బడుగు బలహీన వర్గాలకు ఉచితంగా వైద్యం చేసి పుణ్యాన్ని మూటగట్టుకోవాలని కోరారు."జాతీయ చార్టర్డ్ ఎకౌంటెంట్ దినం" సందర్భంగా ప్రముఖ సిఏ డి నిరంజనా చారి మాట్లాడుతూ దేశ ఆర్థిక పరిపుష్టికి సిఏలు ఎనలేని సేవలు చేస్తున్నారని, ప్రభుత్వానికి పన్ను చెల్లింపుదారులకు మధ్య వారధిగా సిఏలు విశిష్ట సేవలు అందిస్తున్నారని తెలిపారు. ఈ వేదికగా లయన్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ వైద్యులు నడిచే దేవతలుగా సమాజంలో కొనియాడ బడుతున్నారని, ప్రతి రోజు కొద్ది మంది నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించాలని కోరారు. శాతవాహన లయన్ క్లబ్ అధ్యక్షులు లయన్ యాదగిరి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన వేడుకలో నగరంలోని ప్రముఖ వైద్యులు లయన్ సిహెచ్ రమణాచారి, డా: వేణుగోపాల్ రావు, డా: రవి మల్లారెడ్డి, డా: యూసఫ్ మహ్మద్?, డా: దీక్షిత్ బొజ్జలను క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఇదే సందర్భంగా ప్రముఖ సిఏలు దుర్శెట్టి నిరంజనాచారి, యశ్వంత్లను కూడా క్లబ్ సభ్యులు సన్మానించారు. జాతీయ వైద్యుల దినం సందర్భంగా కేశవ ఈఎన్టీ ఆసుపత్రి సౌజన్యంతో రూ: 1500/- విలువగల ఆడియోమెట్రీ పరీక్షలను ఉచితంగా చేయడం జరిగింది. ఇందులో 52 మందికి వినికిడిలోప పరీక్షలు నిర్వహించామని డా: రమణాచారి అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి లయన్ ఏ లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, లయన్ ఇనుగుర్తి రమేష్, లయన్ వడకాపురం జగదీశ్వరాచారి, లయన్ మేచినేని సత్యనారాయణ రావు, లయన్ సంగోజు మనోహరాచారి, లయన్ మేకల అరవింద్ బాబు, లయన్ రాంమోహన్ రావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# చెస్ క్రీడాకారులు జీవితంలో ఉన్నతమైన శిఖరాలు అధిరోహిస్తారు

కరీంనగర్,జూలై 01( వాయిస్ టుడే): కరీంనగర్ లోని వైశ్య భవన్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన చెస్ చాంపియన్ షిప్ పోటీలను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ కన్న కృష్ణ, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, అడ్వకేట్ సాధవేని వినయ్, కొమరవెళ్ళి వెంకటేషం, సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్న కృష్ణ మాట్లాడుతూ చెస్ అనేది మెదడుకు పని చెప్పే ఆట అని. మనం శరీరక శ్రమతో ఆడే ఆటలతో సమానంగా ఈ చెస్ కూడ అంతే ప్రాముఖ్యతతో కూడిందని ఇతర ఆటలలో శారీరక కష్టం ఉంటే చెస్ మాత్రం మేధస్సుతో (మెదడుతో) ఆలోచన చేసి విజయం సాధించాలని చెస్ ఆడిన ప్రతి ఆటగాడు జీవితంలో ఉన్నతమైన శిఖరాలను చేరుకోగలడని వారు అన్నారు ఈ చెస్ చాంపియన్ షిప్ గతంలో కూడ ఈ వైశ్య భవనం వేదికగా నిలిచిందని క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించడంలో మా అర్యవైశ్య మహాసభ కానీ మా వైశ్య భవనం కానీ ఎల్లప్పుడూ ముందు ఉంటుందని వారు ఇందులో పాల్గొన ప్రతి క్రీడా కారుడికి అభినందనలు తెలుపుతున్నామని అన్నారు.ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ చెస్ ఆట అనేది విద్యార్థులకు మరియు యువకులకు భవిష్యత్తులో వారు ఎంచుకున్న మార్గాలలో విజయాలు సాధించడం కోసం ఎంతగానో ఉపయోగ పడుతుందని మారుతున్న కాలానికి అనుగుణంగా ఎత్తుకు పైఎత్తులు వేసే ఈ చెస్ ఆటలో పాల్గొన్న ప్రతి ఒక్కరు విజయం సాధించాలని అలాగే విజయం దక్కని విద్యార్థులు కూడ నిరాశ పడకుండా భవిష్యత్తులో విజయం సాధించే దిశగా ప్రయత్నం చేయాలని ఒక ఓటమి మరో గెలుపుకు నాందిగా భావించి జీవితంలో పైకి ఎదగాలని అన్నారు.





## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

మక్తల్ జూలై 1 (వాయిస్ టుడే): జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని, తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ పార్వతమ్మ, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నవీన్ కుమార్ రెడ్డిను తాలూకా గ్రామీణ వైద్య సేవకుల సంఘం జిల్లా విశిష్ట అధ్యక్షులు రుమాళ్ళ సిద్ధిరామేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ మాధ్వార్ ఆశప్ప, మక్తల్ మండల అధ్యక్షులు కర్ని చక్రధర్, శాలువలతో, ఘనంగా సన్మానించి, డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా విశిష్ట అధ్యక్షులు రుమాళ్ళ సిద్ధిరామేశ్వర్, మాట్లాడుతూ 1991 జులై 1న దేశమంతట వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొని వైద్యులను గౌరవించడం మన సాంప్రదాయమని, 1882 జులై 1న పశ్చిమ బెంగాల్లో జన్మించిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్, జన్మదినమైన జులై 1న డాక్టర్స్ డే జరుపుకుంటాం. డాక్టర్ భిధాన్ చంద్ర రాయ్ 1948 నుండి 1962 వరకు 14 సంవత్సరాలు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పనిచేసి అనేక వైద్యశాలలు నెలకొల్పి లక్షలాదిమంది పేద ప్రజలకు వైద్య సేవలు ఉచితంగా అందించి వారి ప్రాణాలను కాపాడిన దేవుడు. తల్లిదండ్రులు జన్మనిస్తే ,డాక్టర్లు పునర్జన్మనిస్తారు. వైద్యులు అనేక రకాల అనారోగ్యాలను ధైర్యంగా ఎదుర్కొంటూ తమ ప్రాణాలను పణంగా పెట్టి లక్షలాదిమంది ప్రాణాలను కాపాడుతారు, ప్రపంచాన్ని ఓ ఆట ఆడుకున్న కరోనా వైరస్ను ధైర్యంగా ఎదుర్కొని ప్రపంచ మానవాళికి ఉపశమనాన్ని కలిగించారు. ఈకార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ యాదగిరి, ఆర్.యం.పి, పీ.యం.పీలు లక్ష్మీపతి, శంకర్, తిరుపతి, ఆనంద్, లింగారెడ్డి, రామకృష్ణ, భగవంతు,గోవింద్ తదితరులు పాల్గొన్నారుద.

## వైద్యో నారాయణో హరి నేషనల్ డాక్టర్స్ డే శుభాకాంక్షలు: మల్యాల సుజిత్ కుమార్



కరీంనగర్, జూలై 01( వాయిస్ టుడే): దేవుడు సృష్టించిన ప్రపంచంలో మనకు పుట్టుకనుండి చివరిదశలో ఉన్నంతవరకు కనిపించే ప్రత్యక్ష దైవం అని వైద్య వృత్తి నిర్వహిస్తున్న డాక్టర్స్ అందరికి జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్. నేషనల్ డాక్టర్స్ డే ని పురస్కరించుకొని స్వతహాగా ప్రఖ్యాత సర్జన్ అయిన డీసీసీ అధ్యక్షులు డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణని శాలువాతో సత్కరించారు.అలాగే కరీంనగర్ నగరంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గతం లో సూపరింటెండెంట్ గా పనిచేసిన డాక్టర్ శౌరయ్యను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే నగరంలోని ప్రముఖ గైనకాలజిస్ట్ శ్రీమతి లిడియా జయరాణి గారిని ఈ సందర్భంగా సత్కరించారు. డాక్టర్ వృత్తి ఎంచుకోవడమే చాలా గొప్ప విషయమని ఎందుకంటే కుటుంబ సభ్యులకు, బంధువులకు ఎక్కువ సమయం కేటాయించలేని వృత్తి వైద్య వృత్తి అని ప్రతీ రోజు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన వృత్తి వైద్య వృత్తి అని, ఇలాంటి అత్యవసర వృత్తిలో ఉన్న ప్రతిఒక్కరిని గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని డాక్టర్లందరిని కొనియాడారు మల్యాల సుజిత్ కుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రవీంద్రాచారీ, అనంతగిరి వినయ్, పొన్నం మధు, భరత్, పల్లె సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

# 3న కలెక్టరేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహా పిలుపు**



భువనగిరి (వాయిస్ టుడే 01 : జూలై) ఇండ్లు లేని పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పూర్తయిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హత కలిగిన పేదలకు పంపిణీ చేయాలని ఈనెల 3 వ తేదీన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ముందు తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాలో పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం చౌటుప్పల్ మండలం కేంద్రంలోని కందాల రంగారెడ్డి భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గంగాదేవి సైదులు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో వేలాదిమంది పేద ప్రజలు సొంత ఇల్లు లేక, ఇంటి స్థలం లేక, ఇంటి నిర్మాణం చేసుకోవడానికి ఆర్థిక స్తోమతలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 9 సంవత్సరాల నుండి కేసీఆర్ ప్రభుత్వం ఇల్లు, ఇల్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇళ్లను పంపిణీ చేస్తాదని కళ్ళు కాయలు కట్టే వరకు ఎదురు చూశారని కానీ ప్రభుత్వం పేదలకు ఇల్లు ఇవ్వక మోసం చేసిందని విమర్శించారు. అక్కడక్కడ నిర్మాణం చేసిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు పంచడం లేదని ప్రశ్నించారు.ఇండ్ల పథకం ఎన్నికల పథకం కాకుండా ప్రజల సంక్షేమము పేదల సంక్షేమం కోసం ఉపయోగపడాలని సూచించినారు. నిరుపేదల కోసం గృహలక్ష్మి పథకం కింద ఐదు లక్ష రూపాయలు ఇవ్వాలని, ఇంటి స్థలం ఎవరి పేరు మీద ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి డబ్బులు ఇవ్వాలని, ఒక గ్రామంలో ఎంతమంది హరత ఉంటే అంతమందికి గృహ లక్ష్మీ పథకం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఇప్పటికైనా ప్రభుత్వము జిల్లాలో కొన్ని మండలాల్లో మరియు మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల వరకు కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని, ప్రతి మండల కేంద్రంలో, గ్రామాలలో ప్రభుత్వ భూమిని ఇల్లు లేని ఇంటి స్థలం లేని పేదలకు 125 గజాల చొప్పున పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇండ్లు ఇళ్ల స్థలాల సాధన కోసం రుణాల కోసం ఈనెల 3న కలెక్టరేట్ ముందు నిర్వహిస్తున్న ధర్నాలో వేలాదిగా పాల్గొనాలని కోరినారు. ఇంకా ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, మామిడి స్వరూప,మానే సాలయ్య, రాపోతు పద్మ, మండల ఉపాధ్యక్షులు పొట్ట వెంకటయ్య, సంఘం సత్తమ్మ, సహాయ కార్యదర్శి యాట బాలరాజు, కమిటీ సభ్యులు యాట ముత్యాలు, కొండ రమేష్, నత్తి నరేష్, జంగం అంజయ్య, సిదుగుల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.



**కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్ ను ఉన్నతంగా అభివృద్ధి చేయడం కోసం దక్షిణ కొరియాలోని వివిధ టూరిజం కేంద్రాలను స్టడీ చేయడంలో భాగంగా ఈరోజు దక్షిణ కొరియా సియోల్ నగర పర్యటన సందర్భంగా రోడ్డు పక్కన హొటల్ లో మంత్రులు గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్, ప్లానింగ్ బోర్డ్ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ చాయ్ తాగుతున్న దృశ్యం.**



## కామారెడ్డి మండల ఇంఛార్జి ఎంపీపీగా ఉరుదొండ నరేష్

కామారెడ్డి జిల్లా జులై01(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి మండల ఇన్చార్జి ఎంపీపీగా, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్ ను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బాధ్యతలు చేపట్టారు. ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు విదేశీ పర్యటన వెళ్ళగా కామారెడ్డి మండల వైస్ ఎంపీపీగా ఉన్న ఉరుదొండ నరేష్ ను ఇన్చార్జి ఎంపీపీగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జూకంటి ప్రభాకర్ రెడ్డి. జనరల్ సెక్రెటరీ లక్ష్మీపతి యాదవ్. గర్గుల్ సర్పంచ్ రవితేజ గౌడ్ , నారాయణరావు, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ ఫైనాన్స్‌ల పేరుతో వ్యాపారం చేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



రాజన్న సిరిసిల్ల, జూలై 1 (వాయిస్ టుడే): జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జిల్లా పరిధిలోని సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో అక్రమ ఫైనాన్సు,వడ్డీ వ్యాపారం చేస్తున్నవారి ఇళ్లపై జిల్లా పోలీసులు 14 టీమ్ లుగా ఏర్పడి ఏక కాలంలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తనిఖీల్లో మొత్తం స్వాధీన పరుచుకున్న నగదు 13,95,120 నగదు, 4,19,09,250/- రూపాయల విలువ గలా 113 చెక్స్,71 బాధితులు సంతకం చేసిన %వఎజ్ఞ్ఎ% ఏంటి చెక్స్,,ఒక చేక్ బుక్,ప్రాంసరి నోట్స్ -(14),ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేపర్స్ (06), సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 ఇళ్లలో తనిఖీలు నిర్వహించగాపబ్బా నాగరాజు, 2,80,14250/-రూపాయల విలువ గలా 67 బ్యాంక్ చెక్స్,10 మంది బాధితులు సంతకం చేసిన ఏంటి చెక్స్, 4,00,000 నగదు రూపాయలు స్వాధీనం.బూట్ల నవీన్ కుమార్,03 ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేపర్స్ స్వాధీనం,మచ్చ కొండయ్య, 1,31,50,000 రూపాయలు విలువ గలా 42 బ్యాంక్,02 బాధితులు సంతకం చేసిన ఏంటి చెక్స్,01 ప్రంసారి నోట్ స్వాధీనం,పాలకొండ శివప్రసాద్, 7,45,0000 రూపాయల విలువగల 04 బ్యాంక్ చెక్స్,41 బాధితులు సంతకం చేసిన %వఎజ్ఞ్ఎ% ఎంటి చెక్స్, ప్రంసారి నోట్స్,03 ల్యాండ్ రిజిస్ట్రేషన్ పేపర్స్ స్వాధీనం.వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహించగా,దుసా దశరథం, శంకరయ్య,9,95,120/- రూపాయలు స్వాదినం.

బైండోవర్ చేసిన వారి వివరాలు.వంగారి లక్ష్మణ్ S/o నర్సయ్య,సిరిసిల్ల, గట్టు నారాయణ S/o రాజయ్య, సిరిసిల్ల,కసానిగొట్టు శ్రీనివాస్ S/o హనుమాండ్లు, సిరిసిల్ల.అనుగుల ప్రభాకర్, S/o నర్సయ్య,పెద్ద బాలరాజు వేములవాడ,కటకం కిషన్, వేములవాడ, కొమురవేల్లి శేఖర్, వేములవాడ,ముద్రకోలా వెంకటేశం వేములవాడ ను బైండోవర్ చేయడం జరిగింది.

అనుమతులు లేకుండా ఫైనాన్స్ నిర్వహించిన, అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు.మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకొని వడ్డీలకు డబ్బులు ఇచ్చి వారి నుండి అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్రజలు తమకున్న అత్యవసర పరిస్థితి,తాత్కాలిక అవసరాల కోసం అధిక మొతంలో అవసరంకు మించి అధిక వడ్డీలకు అప్పు చేసి ఆతరువాత అప్పులు ,అధిక వడ్డీలు చెల్లించలేక ఆత్మహత్యలకుపాల్పడి తమ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయవద్దు అని ఎస్పీ కోరారు. ప్రభుత్వ అనుమతితో చట్టపరమైన పద్దతులలో ఫైనాన్స్ నిర్వహించే వారిని మాత్రమే నమ్మాలి అని ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకపోయిన అక్రమ ఫైనాన్సు వ్యాపారం నడిపేవారి వివరాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో తనకు సమాచారం ఇవ్వొచ్చు అని, అలాగే స్థానిక పోలీసు వారికి ,డయల్ 100 కు పిర్యాదు చేయాలని ఎస్పీ గారు కోరినారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచడంతో పాటు సమగ్ర విచారణ చేసి బాధితులకు న్యాయం చేయడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఆయన తెలిపారు. అప్పు తీసుకోవడం,ఇవ్వడం నేరం కాదు కానీ ఆర్.బి.ఐ నియమ నిబంధనలు,తెలంగాణా మని లెండింగ్ చట్టంలోని నిబంధనల ప్రకారం చట్ట బద్దంగా ఎవరైనా లైసెన్స్ తొ అప్పులు ఇవ్వవచ్చు, తీసుకోవచ్చు.కాని చట్ట విరుద్ధంగా, అధిక వడ్డీ రేట్లతో సామాన్యుల పై దౌర్జన్యం చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఇట్టి తనిఖీ లో సి.ఐ మొగిలి, ఉపేందర్, కృష్ణకుమార్, కరుణాకర్, వెంకటేష్, ఎస్.ఐ లు మారుతి, కిరణ్ కుమార్, శ్రీనివాస్, తిరుపతి, బాలకృష్ణ, వెంకట్రాజం,లక్ష్మారెడ్డి ప్రేమదీప్,నాగరాజు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుల తల్లికి డాక్టరేట్



కరీంనగర్ జూలై 01(వాయిస్ టుడే )ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూనియర్ లెక్చరర్ పని చేస్తున్న వీణ చందనంకు పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం తిరుపతి గణిత శాస్త్ర విభాగంలో పీహెచ్డీ డాక్టర్ రేటు ప్రకటించినరు న్యూమరికల్ స్టడీ ఆఫ్ నేచురల్ కనెక్షన్ ఇన్ ఎన్ క్లోజర్ విత్ ఇన్నర్ అప్ స్టాకీల్స్ అనే అంశంపై డాక్టర్ సి వెంకట లక్ష్మి హెడ్ ఆఫ్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. వేములవాడకు చెందిన చందనం నాగేందర్ పద్మల కూతురు వీణ ఇల్లంతకుంటకు చెందిన శ్రీనివాసుతో వివాహం జరిగి నది వరుణ్ శ్రేష్ట ఇద్దరు పిల్లలు కలరు ప్రస్తుతము కరీంనగర్ విద్యానగర్లో నివాసం ఉంటున్నారు చందనం వీణా ప్రస్తుతము మహాత్మ జ్యోతిబావులే జూనియర్ కాలేజీఎల్ఎండిలో జూనియర్ లెక్చరుగా పనిచేస్తూ ఈ డాక్టర్ రేటు పొందినడం నాకు చాలా ఆనందంగా ఉందని తెలిపారు. డాక్టర్ ఎటు పొందినందుకు ఎల్ఎండి కళాశాల చెందిన ప్రిన్సిపాల్ కాలేజీ సిబ్బంది మరియు కుటుంబ సభ్యులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## కమ్యూనిటీ హాలకు ప్రోస్టింగ్ అందజేత

కామారెడ్డి జిల్లా జూలై01(వాయిస్ టుడే ప్రతినిధి) రామరెడ్డి మండలంలోని మద్దికుంట, అన్నారం, వివిధ కులాల కమ్యూనిటీ హాలకు శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పోస్టింగ్ కాపీలను, స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో, కుల పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ... కుల మతాలకతీతంగా, ఆయా కులస్తులు ప్రతినెల కుల సంఘ సమావేశం నిర్వహించుకునేందుకు, పండగలు నిర్వహించుకునేందుకు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ దశరథ్ రెడ్డి మాట్లాడుతూ... మండలంలోని కామారెడ్డి నియోజకవర్గ గ్రామాల్లోని వివిధ కుల సంఘాలకు రూ 31 లక్షలతో పోస్టింగ్ అందజేసినందుకు గంప గోవర్ధన్ కు కుల సంఘాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా కుల పెద్దలు గంప గోవర్ధన్ శాలువాతో సన్మానించి, పుష్పగుచ్చాలు అందజేశారు.కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బొమ్మిడి రామ్ రెడ్డి, అన్నారం సర్పంచ్ అమృత బాలరాజ్, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, ఉప సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, నరేందర్, బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు గడ్డం చిన్న రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బండి నర్సవ్వ, నాయకులు వడ్ల లక్ష్మయ్య, గజ్జల శంకర్, తోట గంగయ్య, పాలకవర్గ సభ్యులు, ఆయా కుల సంఘాల పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ డి.ఎం.అండ్.హెచ్.ఓ.కార్యాలయంలో డాక్టర్స్ డే

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ**

వరంగల్(వాయిస్ టుడే) జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయము సిబ్బంది ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ, అడిషనల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సుధీర్ సింగ్ ,ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ చల్లా మధుసూదన్, డాక్టర్ గోపాల్ రావు ,డాక్టర్ పద్మశ్రీ వైద్యాధికారిని ,డాక్టర్ సుష్మ, శాలువాలు %ు% పూల బొకే లతో ఘనంగా సన్మానము జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకటరమణ చేతుల మీదుగా కేక్ కట్ చేసినారు .డి.ఏం.అండ్.హెచ్.ఓ. డాక్టర్.కే.వెంకటరమణ మాట్లాడుతూ వైద్యుడు కనిపించని దేవుళ్ళతో సమానం అని ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైద్యులు ఎంతో మానసిక ఒత్తిడితో తమ వృత్తి ధర్మాన్ని నిర్వర్తిస్తూ ప్రజలకు సేవ చేస్తున్నారని వైద్యులను కొనియాడారు.కోవిడ్ కష్ట కాలంలో డాక్టర్లు అందించిన సేవలు మరవలేని వని ఈ సందర్భంగా వైద్యులందరికీ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్ ,నవీన్ రాజ్ కుమార్ ,కార్యాలయ సిబ్బంది బి. సుదర్శన్ గౌడ్ ,పాలకుర్తి సదానందం ,మాడిశెట్టి శ్రీనివాస్, ప్రతాప, గిరి ప్రసాద్ ,రజనీకాంత్ ,అంజద్ అలీ ,విజయలక్ష్మి ,విజయ, మేరీ ,మనోజ ,సరిత ,త్రివేణి, రాధిక ,వెంకన్న ,నాగరాజు, రాజ్ కుమార్ ,పృథ్వి ,అర్చన మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక ద్రోహి రాజిరెడ్డి పద్ధతి మార్చుకోవాలి

**సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు**



రఘునాథపల్లి, జులై 0, (వాయిస్ టుడే): వామపక్ష కార్మిక వర్గ ఐక్యతకు విఘాతం కలిగిస్తూ గొడవలు సృష్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి తన పద్ధతి మార్చుకోవాలని సిఐటియు రఘునాథపల్లి మండల కన్వీనర్ పొదల నాగరాజు మండిపడ్డారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద నిరసన తెటలిపారు. ఈ సమావేశానికి టి.రమేష్ అధ్యక్షత వహించగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. 40 సంవత్సరాలుగా జనగాం షాప్ అండ్ గ్రీన్.మార్కెట్ హమాలి యూనియన్ (సిఐటియు )అను బందంతో ఉందని అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే



రఘునాథపల్లి, జులై 01,(వాయిస్ టుడే) : లయన్స్ క్లబ్ అఫ్ రఘునాదపల్లి స్టేషన్ నూతన అధ్యక్షులు పండి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ డాక్టర్స్ దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక పీహెచ్ సి లో డాక్టర్ లను సన్మానించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం విజయ దుర్గ మాత ఆలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం,ఉచిత దయాబెటిక్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించదరు.అదేవిదముగా క్లబ్ లో నూతన సభ్యులు మణిరాజ్, కర్ణాకర్ లు చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో లయన్ లీడర్స్ పూర్వ అధ్యక్షులు కూరెళ్ళ ఉపేందర్ గుప్త , సీనియర్ లయన్ శంకరయ్య, కందుల అనిల్ కుమార్,లక్ష్మణ్,క్లబ్ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి కె.ప్రదీప్, కె రాజు, నవీన్ కుమార్,బచ్చు శ్రీనివాసు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ సురేష్ వారి సతీమణి డాక్టర్ మీనాక్షిలకు సన్మానం

కామారెడ్డి జిల్లా జూలై 01(వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న డాక్టర్ సురేష్ వారి సతీమణి డాక్టర్ మీనాక్షి ని వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా బారాస నాయకులు సన్మానించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తూ పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ముందుంటున్న డాక్టర్లను సన్మానించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని రామారెడ్డి ఎంపిపి నారెడ్డి దశరథ్ రెడ్డి, సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు లు అన్నారు. ఈ వైద్యులు తాము పుట్టి పెరిగిన ప్రాంతంలోనే వైద్యం చేయాలనే ఉద్దేశంతో కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ డాక్టర్లు రామారెడ్డి మండలం గోకుల్ తండా చెందిన వారు కావడం స్థానికంగా పనిచేయడం తమకు గౌరవంగా ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామారెడ్డి వైస్ ఎంపీపీ రవీందర్రావు, కాలభైరవ స్వామి దేవాలయం



మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, టిఆర్ఎస్ జిల్లా గిరిజన నాయకులు లింబాద్రి నాయక్, పరమేష్ నాయక్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అర్జున్ నాయక్, తిరుపతి నాయక్, ఇంజనీర్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన గ్రూప్-4 పరీక్ష

## -పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్,అదనపు కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, జులై 1 (వాయిస్ టుడే) జిల్లా వ్యాప్తంగా గ్రూప్-4 పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. గ్రూప్ -4 పరీక్ష జిల్లాలో పరీక్ష రాసేందుకు అత్యధికంగా 14,011 మంది దరఖాస్తు చేసుకోగా ఉదయం పూట నిర్వహించిన పేపర్ కు 11,846 మంది, మధ్యాహ్నం నిర్వహించిన పేపర్ కు 11,803 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. ఈ పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థుల కోసం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ, ఎల్లారెడ్డి పేట, తంగల్ల పల్లి, బోయినిపల్లి లలో 50 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. 51 మంది చీఫ్ సూపరింటెండెంట్ లను, 50 మంది లైజన్ అఫీసర్లను, 614 మంది ఇన్విజిలేటర్లను, 13 రూట్ ల కోసం 26 మంది రూట్ అధికారులను నియమించారు.గ్రూప్ -4 పరీక్ష జరుగుతున్న తీరును జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరీక్షలు పారదర్శకంగా , ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ సిరిసిల్ల పట్టణంలోని చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో, విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులకు దిశా నిర్దేశం చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో గ్రూప్ -4 పరీక్షల నిర్వహణ కు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవడంతో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా జరిగాయి.



## నేను ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో వివి పాడ్స్ లెక్కించాలని కోరితే లేకించలేదు అందుకే హైకోర్టుకు వెళ్లాను

### మీడియా సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ -కరీంనగర్-జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల జిల్లా బ్యూరో /రాజేష్ బొంగురాల(జులై 01,23)వాయిస్ టుడే:జగిత్యాల జిల్లాలో శనివారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్-కరీంనగర్-జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ

నేను సానుభూతి కోసం అన్ని అబద్దాలు మాట్లాడుతున్నానని స్థానిక మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడడం,నాపై తప్పుడు వార్తలు బి ఆర్ యస్ నాయకులతో సోషల్ మీడియాలో పోస్ట్ చేపించడం,నన్ను దూషించడం పై తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.2018 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో నాపై స్వల్ప 441 ఓట్లతో మోసం చేసి గెలిచాడని,అప్పుడు ఎన్నికల కౌటింగ్ కేంద్రంలో ఇచ్చిన ఓట్ల పట్టికలో చూపించిన ఓట్లు,నేను ఆర్ టీ ఏ ద్వారా తీసుకున్న ఓట్ల పట్టికలో ఓట్లు వ్యత్యాసం ఉన్నదని,అందుకే హైకోర్టు ను ఆశ్రయించానని, దానిపై కొప్పుల ఈశ్వర్ రెండు సంవత్సరాలు జవాబు వేయలేదని,నా పిటిషన్ కొట్టివేయాలని సుప్రీంకోర్టు కు వెళ్తే అత్యున్నత న్యాయస్థానం దాన్ని కొట్టివేసిందని అన్నారు.నేను ఎన్నికల కౌంటింగ్ కేంద్రంలో వివి పాడ్స్ లెక్కించాలని కోరితే లేకించలేదని,అందుకే హైకోర్టు కు వెళ్లానని అన్నారు.తనపై ఎన్ని ఆరోపణలు చేసిన,తనకు న్యాయస్థానం పై నమ్మకంతో,ఆ దేవుడి పై నమ్మకంతో,ధర్మపురి నియోజక వర్గ ప్రజల ఆశిస్సులతో న్యాయ పోరాటం చేస్తున్నానని అన్నారు.ఆ రోజు కౌటింగ్ కేంద్రంలో ఉన్న సీసీ టీవీ కెమెరా లు బయటకు తీస్తే తను కొట్లాడిన విషయం బయటకు వస్తుందని అన్నారు.స్ట్రాంగ్ రూమ్ యొక్క తాళాలు ఏమయ్యాని ప్రశ్నించారు. తాళాలు పగులగొట్టి చూస్తే లోపల అన్ని పేపర్లు చిందరవందరగ పడి ఉన్నది కోర్ట్ ప్రతినిదులు వీడియో తీశారని గుర్తుకు చేశారు.నేను న్యాయం జరిగే వరకు కొట్లాడుతానని అన్నారు.అబద్దాలు మానేయాలని హితవుపలికారు.రాబోయే కాలంలో ధర్మపురి నియోజకవర్గ ప్రజలు సరైన తీర్పు చెబుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్,బద్దం నర్సింహా రెడ్డి,కాంపెల్లి రాజేశం,కరేటి వేణు,ఈదుల శ్రీనివాస్ మోటపలుకుల సత్యం, పోల్ దాసరి సంతోష్,తుమ్మల తిరుపతి, సిరికొండ మహేందర్,మెటపెల్లి నరేష్,మెండే మహేందర్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




## భద్రకాళి అమ్మవారి పాదాల చెంత మున్నూరు కాపు లేఖ

### మున్నూరు కాపు డిమాండ్స్ నెరవేరాలని ప్రత్యేక పూజలు నిర్వహించి నా కొండా దేవయ్య బృందం

హనుమకొండ: మున్నూరు కాపు సంఘం హనుమకొండ జిల్లా సమావేశం జిల్లా కన్వీనర్ కనుకుంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో సమావేశానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ చల్ల హరి శంకర్ పటేల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వరంగల్ తూర్పు నియోజకవర్గం కోఆర్డినేటర్ పోతు కుమార స్వామి రాష్ట్ర నాయకులు ఆర్ వి మహేంద్ర కుమార్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శులు పెరుకారి శ్రీధర్ బండి కుమారస్వామి యూత్ అధ్యక్షులు కొరివి పరమేష్ మాడిశెట్టి వరుణ్ నాయకులు పార్టీ శ్రీనివాస్. తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు దివి 1-7-2023 శనివారం రోజున ఈరోజు ఉదయం 11 గంటలకు అమ్మవారి దర్శనం చేసుకున్నారు అనంతరం అమ్మవారికి కాపు కార్పొరేషన్ గురించి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సీఎం గారికి రాసిన వినతి పత్రాన్ని అమ్మవారి పాదాల చెంత ఉంచి, కార్పొరేషన్ ఏర్పాటు కు ప్రభుత్వ పెద్దలను అనుగ్రహించాలని అమ్మవారిని వేడుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి ,అమ్మవారి పాదాల చెంత మొదటి లేఖను పెట్టి అమ్మవారి ఆశీర్వాదం కోరుకున్నారు. అనంతరం హనుమకొండ జిల్లా మున్నూరు కాపు సంఘ భవనం నందు 11 గంటలకు నూతనంగా ఎన్నుకోబడిన హనుమకొండ జిల్లా డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు సీఎం గారికి వినతి పత్రాన్ని పోస్ట్ . ద్వారా మున్నూరు కాపు కార్పొరేషన్ సాధన కోసం ప్రారంభించిన రెండవ దశ పోస్ట్ కార్డు ఉద్యమం అమ్మవారి సన్నిధి నుండి రాష్ట్రంలోని నలు దిశల నుండి, గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు తీర్మానాలు చేసి ప్రతి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు ద్వారా ముఖ్యమంత్రి పోస్ట్ కార్డు ద్వారా తెలియజేయ చేయాల్సిందిగా ఉత్త రాలను పంపిణీ చేయనని ది మరియు ప్రతి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులను వారి నియమాక పత్రాన్ని అందజేసి వారిని ఘనంగా సన్మానించినది కొండ దేవయ్య పటేల్ మాట్లాడుతూ మొదటి విడత ఎమ్మార్వో కలెక్టర్ ఎమ్మెల్యే గారికి లేఖలు అందించినది రెండో విడతగా ముఖ్యమంత్రి గారికి ఉత్తరాలు పంపిణీ చేసే కార్యక్రమం మీ ద్వారా చేపట్టడం జరిగినది అతి త్వరలో హైదరాబాద్ నడిబొడ్డున మున్నూరు కాపు గర్జన కూడా సన్న హాలు జరుగుచున్నవి అని తెలియజేశారు చల్లా హరి శంకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ మున్నూరు కాపు ఐకమత్యంతో ముందుకు నడవాలని మనం అన్ని రంగాల్లో ముందుండాలని అలాగే రాబోవు భావితరాలకు కాపు కార్పొరేషన్ ఎంతో అవసరమని 5000 కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లా స్థాయిలో ఒక హాస్టల్ వసతి భవన నిర్మాణం కొరకు ఒక ఎకరా స్థలము రెండు కోట్ల రూపాయలు అందజేయాలని తెలియజేసినారు.



## జిల్లావ్యాప్తంగా ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ -4 పరీక్ష

కామారెడ్డి జిల్లా జులై 01(వాయిస్ టుడే ప్రతినిధి): గ్రూప్ -4 పరీక్ష శనివారం కామారెడ్డి జిల్లాలో 40 పరీక్ష కేంద్రాలలో నిర్వహించారు. 16,101 మంది అభ్యర్థులకు 13,988 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 2,113 మంది అభ్యర్థులు గైరాజరయ్యారు.86.88 శాతం అభ్యర్థులు పరీక్ష హాజరైనట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని అధికారులు పేర్కొన్నారు.



## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్లకు సన్మానం

వేములవాడ, జులై 1, (వాయిస్ టుడే) డాక్టర్స్ డే సందర్భంగా వేములవాడ, సిరిసిల్ల పట్టణంలోని పలువురు డాక్టర్లను మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి మెమెంటో అందజేశారు,అమ్మ జన్మనిస్తే డాక్టర్లు ప్రాణంపోస్తారు. అన్ని వృత్తులలోకెల్లా డాక్టర్ వృత్తి చాలా తరమైనదని,కత్తిమీద సాములా ఉంటుందని, వైద్యం అంటే ఒక వృత్తిలా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఒక మహాశక్తిలా పనిచేస్తూ, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్లకు ట్రస్టు సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్,నగుబోతు రవీందర్, గొంగళ్ళ రవికుమార్, నాగుల చంద్రశేఖర్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పాత సంతోష్, నంది సాయికుమార్, నిఖిల్ శర్మ



## ఆపదలో ఉన్నవారికి అండగా తెలంగాణ ప్రభుత్వం: చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లోని వివిధ డివిజన్లకు చెందిన అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందినటువంటి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 19 మందికి రూ.14,20,000 చెక్కులను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ బాధితులకు అందజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థికంగా భరోసా కల్పించేందుకే సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకునే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సహాయ నిధిని అందిస్తుందని తెలిపారు.ప్రజల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని మళ్లీ ఏర్పాటు చేసే విధంగా లబ్ధిదారులు సహాయ సహకారాలు అందించాలని అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు వేరే రాష్ట్రంలో ఉన్నాయా అని ప్రతిపక్ష పార్టీలను ఉద్దేశించి మాట్లాడారు. అభివృద్ధి చేస్తున్నటువంటి వారిపై నిందలు వేయడం సమంజసం కాదని,కొత్తగా వచ్చినటువంటి వారికి తెలియదన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అభివృద్ధిలో పోటీ పడలే తప్ప చిల్లర మాటలు మాట్లాడవద్దు అని అన్నారు. ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్ ను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు. ఆపదలో ఉన్నటువంటి వారికి స్థానికంగా ఉన్న డివిజన్ అధ్యక్షులు, కార్పోరేటర్లు, స్థానిక నాయకుల దృష్టికి తీసుకువస్తే వారు మా దృష్టికి తీసుకొస్తున్నారని అలా చాలామందికి లబ్ధి చేకూరిందని వారంతా బి.ఆర్.ఎస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూడా మాజీ చైర్మన్ మరి యాదవ రెడ్డి, కార్పొరేటర్లు చెన్నం మధు, నర్సింగారావు, విజయలక్ష్మి సురేందర్, మానస రాంప్రసాద్, నలబోల సతీష్,కేశవరెడ్డి, సంపత్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు..



## ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మజురైన చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

కామారెడ్డి జిల్లా జులై 01(వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి నియోజికవర్గంలోని 45 మందికి 19 లక్షల 45 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ,జిల్లా పార్టీ అధ్యక్షుడు MK ముజిబోదిన్ తో కలిసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణి చేశారు.

అనంతరం బి అర్ ఎస్ పార్టీ భీమా చెక్కులను పంపిణి చేశారు ఈ సందర్భంగా విప్ గంప గోవర్ధన్ గారు మాట్లాడుతూ నియోజికవర్గంలో ఇప్పటి వరకు 2017మందికి 12కోట్ల 50 లక్షల 50 వేల 700 రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పించడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి తో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించి ప్రమాద భీమా చేయించారని అన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన పేదలు అనారోగ్యం పాలై ఆసుపత్రిలో ఖర్చయినా డబ్బులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పిస్తామని అన్నారు. ఆసుపత్రి నుండి వచ్చిన తర్వాత సంబంధిత పత్రాలను తమ కార్యాలయంలో ఇస్తే వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.ద



## మున్నూరు కాపుల సభను విజయవంతం చేయండి: రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య

వరంగల్ (వాయిస్ టుడే): నవంబర్లో జరగబోయే మున్నూరు కాపు రాష్ట్ర స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయవలసిందిగా రాష్ట్రంలో ఉన్న అందరు మున్నూరు కాపుల బాధ్యతని వరంగల్ నగరానికి విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వరంగల్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో ప్రతి డివిజన్లో ఉన్న మున్నూరు కాపులు ఐక్యంగా పనిచేసి మున్నూరు కాపు కార్పొరేషన్ ను ఏర్పాటు చేసుకునే దిశగా అడుగులు వేయాలని మన ఐక్యతను ఈ సభతో తెలియజేయాలని కోరడం జరిగింది ఈ సమావేశంలో మున్నూరు కాపు యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొరివి పరమేష్ నీలారపు రజి మద్దూరి శివ సర్వ శ్రీకాంత్ సురా నిఖిల్ పుట్ట మహేష్ శెట్టి శివ తదితరులు పాల్గొన్నారు.




## యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### బీఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి

వేములవాడ, జులై 1 (వాయిస్ టుడే) రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసారు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి,ఎంపీపీ బండ మల్లేశం. మొదటి బహుమతి ఎదురుగట్ల టీమ్ (20,000), రెండో బహుమతి మర్రిపెల్లి టీమ్ (15,000)లు గెలుపొందారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే కాకుండా, మనిషికి, మనిషికి మధ్య ప్రేమానురాగాలు పెంచుతాయని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాలకిషన్, ఇల్లందుల లచ్చయ్య, బత్తిని ఎల్లాగౌడ్, మారం రాజేశం, మహేష్, గాలి ప్రవీణ్, పారం మల్లేశం, గోపు సంజీవ్, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## 7నుంచి బియ్యం పంపిణీ



కామారెడ్డి జిల్లా జూలై 01(వాయిస్ టుడే ప్రతినిధి) ఆహార భద్రత కార్డులలో పేరున్న ఒక వ్యక్తికి ఆరు కిలోల బియ్యంను ప్రభుత్వం ఉచితంగా జూలై నెలలో 7 వ తేదీ నుంచి పంపిణీ చేస్తుందని జిల్లా సివిల్ సప్లై అధికారిని పద్మ తెలిపారు. రేషన్ డీలర్లు బియ్యం అర్హత గల లబ్ధిదారులకు ఉచితంగా పంపిణీ చేయాలని ఆమె కోరారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

## మహిళపై సామాజిక మాధ్యమాల్లో అవమానించేలా పోస్ట్ చేసిన వ్యక్తి అరెస్ట్: సిరిసిల్ల డిఎస్పీ విశ్వప్రసాద్




రాజన్న సిరిసిల్ల, జూలై 1 (వాయిస్ టుడే): ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కానీ పోస్ట్ కానీ చేయడం జరిగేనట్లతే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళల మనోభావాలను దెబ్బతీసేలా విదంగా పోస్ట్ పెట్టిన వ్యక్తి పై కేసు నమోదు చేసి రిమాండ్ చేయడం జరిగింది అని సిరిసిల్ల డిఎస్పీ విశ్వప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.గంభీరావుపేట్ మండలంలోని మహిళలను అవమానించే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఇరు వర్గాల మధ్య గొడవలు సృష్టించే విధంగా క్రియేట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన గంభీరావుపేట్ గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాన్ అనే వ్యక్తి మీద గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, మొబైల్ ఫోన్ సీజ్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది అని అన్నారు.ఇతరుల మనోభావాలను రెచ్చగొట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో ఎలాంటి పోస్టు లు చేసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధముగ వీడియోలు కానీ ఫోటిస్ కానీ మెసేజ్ లు కానీ వాట్సప్ గ్రూప్ ల్లో పోస్ట్ చేసిన వ్యక్తుల మీద గ్రూప్ అడ్మిన్ ల మీద కఠిన చర్యలు తీసుకోవడం జరిగుతుంది అని అన్నారు.

# మున్నూరు కాపుల ఐక్యత చాటాలి: రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య



వరంగల్ (వాయిస్ టుడే): మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మున్నూరు కాపు కార్పొరేషన్ గురించి పోస్ట్ కార్డు ఉత్తరాలు కార్యక్రమం ప్రారంభించారు వరంగల్ ఉదయం 11 గంటలకు భద్రకాళి అమ్మవారి దర్శనం అనంతరం పోస్ట్ కార్డు అమ్మవారి పాదాల చెంత పెట్టిన తర్వాత తిరిగి తూర్పు ఎమ్మెల్యే నరేందర్ ఇంటికి చేరుకొని భోజనం అనంతరం తూర్పు నియోజకవర్గం సంబంధించిన అధ్యక్ష కార్యదర్శులు నియామక పత్రాలు అందజేయడం జరిగింది. కార్యక్రమం ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గంలో అత్యధికంగా మున్నూరు కాపు కులస్తులు ఉన్నారు వారికి ఎప్పుడు ఏ ఆపద వచ్చిన ఎల్లవేళలవారికి అందుబాటులో ఉంటాను వారికి ఎలాంటి సహాయ సహకారాలు అయినా అందించడానికి సిద్ధం అని చెప్పారు. రాబోయే రోజుల్లో తూర్పు నియోజకవర్గంలో మళ్లీ ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని అక్కడికి వచ్చిన కుల బంధువులు రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య కూడా తెలియజేయడం జరిగింది. మున్నూరు కాపు కార్పొరేషన్‌కు తాను ఎల్లవేళలా నా యొక్క సహాయ సహకారాలు అందిస్తూ నాతోపాటు ఉన్న మున్నూరు కాపు ఎమ్మెల్యేలు ఎంపీలను చైర్మన్ లను అందరిని కలుపుకొని కెసిఆర్ కేటీఆర్ తో చర్చించి త్వరలో కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడానికి ఎల్లవేళలా మన సహకార సహకారాలు అందిస్తానని అన్నారు.. రాష్ట్ర అధ్యక్షులకు కొండ దేవయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో 50 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపు 9 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఉన్నారు రానున్న రోజుల్లో మరి వీరి సంఖ్యను మరింత పెంచుకొని మనం మున్నూరు కాపు సత్తా చాటా అని తెలియజేయడం జరిగింది. అదే క్రమంలో త్వరలో మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసుకుందాం మన యొక్క మున్నూరు కాపుల ఐక్యత పెంచుకోవాలని చెప్పేసి కోరడం జరిగింది అలాగనే ప్రతి ఒక్క జిల్లాలో మున్నూరు కాపు భవనాలను నిర్మించాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్, హైదరాబాద్ అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కుమార్, స్వామి తూర్పు కోఆర్డినేటర్ పోతు కుమారస్వామి, పశ్చిమ కోఆర్డినేటర్ కనుకుంట్ల రవి, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు వివిధ డివిజన్ అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.



## బిజెపి బూత్ అధ్యక్షుల సమావేశం

అశ్వాపురం, జులై 1.(వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని అశ్వాపురం, కొమ్ముగూడెం, చవిటి గూడెం, తురుమల గూడెం, గ్రామాలలో భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మేర బూత్ సబ్ సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా శనివారం బూత్ అధ్యక్షులు మరియు బూత్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్పకాలిక విస్తారక్ గా విచ్చేసిన అడబాల శివ మాట్లాడుతూ పోలింగ్ బూత్ లలో పార్టీ పటిష్టత, బూత్ స్థాయిలో జరిగే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులను, గ్రామ పెద్దలను కలిసి కేంద్ర ప్రభుత్వ పనితీరుపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్, ఐకార్ మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సీతారాం నాయక్, మహబూబాబాద్ పార్లమెంట్ విస్తారక్ శ్రీనివాస చారి, మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, మండల కార్యదర్శి కోలా భాస్కర్, ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, భూక్య రమేష్, జిన్నక వెంకటరమణ, మురికిపూడి భూమిక, తాటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి ఘనంగా సన్మానం..!

పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మ ని ఇస్తారు వైద్యం అంటే ఓ వృత్తిగా కాకుండా మనుషుల్ని బ్రతికించే ఓ మహా శక్తిగా ప్రజలకు సేవ చేస్తున్న వైద్యులకు నమస్కరిస్తూ జాతీయ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు, డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక మమత హాస్పిటల్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నీ కలిసి జాతీయ వైద్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం డాక్టర్ రాజశేఖర్ రెడ్డి కరోనా సమయంలో కరోనా పేషెంట్లకు తన సేవలు అందించారు ప్రభుత్వం గుర్తించి జిల్లా లో కరోనా వైద్య అధికారిగా నియమించారు, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేని, చిన్న పెద్ద తేడా లేకుండా డాక్టర్ రాజశేఖర్ రెడ్డి. గవర్నమెంట్ హాస్పిటల్ పేషెంట్లు ట్రీట్మెంట్ అందించాడు అందుకు. డాక్టర్ ను అభిమానించిన ప్రజలు ప్రపంచ వైద్య డే సందర్భంగా ఆయనను శాలువతో ఘనంగా సన్మానించారు పాల్గొన్నవారు గడ్డం సది తిప్పారపు శ్రీనివాస్ కళ్యాణి సింహాచలం.

## మా స్థలం మాకు ఇప్పించండి



ఖమ్మం: ఖమ్మం జిల్లా రఘునాథపాలెం గ్రామానికి చెందిన భానోత్ చిన్న తండ్రి వస్త్రం మా తాతగారు అయినటువంటి పాండ్యా తండ్రి తావూరియా గడిచిన 50 సంవత్సరాల నుంచి ఇక్కడే నివసిస్తున్నారు మాకు వారసత్వముగా సర్వేనెంబర్ 17/ఇ ఖాతా నెంబర్ 246 తో విస్తీరము 1:35 కుంటలు భూమి మీ సేవ పహాని 2013 వరకు అర్వూరాలుగా సక్కుబాయి భర్త చిన్న పట్టాదారుడిగా బానోతూ పాండ్యా తండ్రిగా ఉన్నారు కానీ జరిగిన కాలంలో 2018 మీసేవ పహాని లో ఖాతా నెంబర్ 20000102 అనే నెంబరు మార్చి గవర్నమెంట్ ఇళ్ల స్థలాలుగా అసైన్డ్ భూమి గా పరిగణించారు ప్రస్తుతం ఆ స్థలంలో గౌడ సంఘం బోర్డు పద్మశాలీల సంఘం బోర్డు వాళ్లకు కేటాయించినారు అని ఎవరు పెట్టినారు వీటన్నిటి రెవెన్యూ అధికారులు పోలీసు సిబ్బంది సహకారాలతో మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నారు కావున మా పేదరికం ఆసరాగా తీసుకొని మా స్థలం మాకు దక్కకుండా మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారు మా స్థలం మాకు దక్కకపోతే మేము కుటుంబ సభ్యులు మొత్తం ఆత్మహత్య చేసుకుంటమని మీడియా ముందు వారు చాలా ఘాటుగా చెప్పడం జరిగింది.

## భువనగిరి మున్సిపాలిటీలో అభివృద్ధి నిధులు ఎమ్మెల్యే నిధులా... ? మున్సిపాలిటీ అప్పు తెచ్చిన టి యు ఎఫ్ ఐ డి సి నిధులా

### టీఆర్సిపార్టీ ప్రధాన కార్యదర్శి,భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్




భువనగిరి, జూలై 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పురపాలక సంఘ పరిధిలోని 35 వార్డులలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు ఎమ్మెల్యే యొక్క సొంత నిధులా లేక భువనగిరి మున్సిపాలిటీ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అప్పుగా తీసుకువచ్చినటువంటి టి యు ఎఫ్ ఐ డి సి నిధులా అని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,భువనగిరి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల బృందం చాలా మార్లు ఉన్నతాధికారుల వద్దకు వెళ్లి విజ్ఞాపన చేసినటువంటి నిధులు ఎంపీ కోమటిరెడ్డి సిఫారసు మేరకు ప్రయత్నం చేస్తే ప్రభుత్వంలో ఉండి కూడా కనీసం టీయూఎఫ్ఐ డిసి నిధుల కోసం ప్రయత్నం చేయనటువంటి అధికార పార్టీ ఎమ్మెల్యే,చైర్మన్ ఇప్పుడు ప్రభుత్వ అధికారులను కూడా భయపెట్టి, టీఆర్ఎస్ కార్యకర్తలు వారి ఇండ్లలోంచి నిధులు ఇచ్చినట్లుగా ఇష్టానుసారంగా,పనులు చేస్తున్నారని ప్రజల సౌకర్యార్థం పనులు చేయకుండా సొంత ప్రయోజనాల కోసం అభివృద్ధి పనులు చేపడుతున్నారని ఆయన ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు. నేడు 28వ వార్డులో స్థానిక కౌన్సిలర్ అయినటువంటి కైరం కొండ వెంకటేష్ కి సమాచారం లేకుండా వేస్తున్నటువంటి సిసి రోడ్డు పనులను పరిశీలించారు. ప్రభుత్వ అధికారులు దీనిని చోద్యంగా చూస్తున్నటువంటి మున్సిపల్ కమిషనర్, డి ఈ, ఇంజనీర్లు,టిఆర్ఎస్ కార్యకర్తలుగా పనిచేస్తూ, మౌనంగా వీక్షిస్తున్నారని ఎట్టి పరిస్థితులలో ప్రజలకు అన్యాయం జరుగుతుంటే ఊరుకునే ప్రసక్తే లేదని, జరుగుతున్నటువంటి పనుల పైన క్వాలిటీ కంట్రోలర్ కు సిబిఐ అధికారులకు ఫిర్యాదు చేస్తామని తక్షణమే తప్పును పునరావృతం కాకుండా అధికారులు ఆలోచన చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# విద్యాసాగర్ రెడ్డిని విధుల్లో నుంచి తొలగించాలి

### రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ బక్క జడ్సన్



హనుమకొండ (వాయిస్ టుడే): స్త్రీ నిధికి ఐ.ఏ.ఎస్ అధికారిని నియమించాకుండా ఏ జీ.ఓ. ప్రకారం విధుల్లో కొనసాగుతున్న విద్యాసాగర్ రెడ్డి.. లక్షల్లో జీతం తనకు తానే నిర్ణయించుకొని కాజేస్తున్న వైనం..అతగాడిని విధుల్లో నుంచి తొలగించి..స్త్రీనిధిలో జరిగిన అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్వీ డైరెక్టర్ విచారణ చేపట్టాలని ఫిర్యాదు. మరీ ముఖ్యంగా నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన మహిళలకు అవసరానికి సరిపడా డబ్బులు లేక చాలా ఇబ్బందులు పడుతుంటారు.. అలాంటి వారు విధిలేని పరిస్థితుల్లో అధిక వడ్డీలకు అప్పులు తీసుకుని జీవనం గడుపుతుంటారు.. తీరా వడ్డీలతో కలిపి అప్పులు తీర్చడానికి నానా యాతన పడుతుంటారు.. ఒక్కోసారి అప్పులిచ్చిన వారు పెట్టె టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకున్న ఉదంతాలు కూడా అనేకం చూశాం.. ఇలాంటి విపత్కర పరిస్థితుల నుంచి మహిళలకు రక్షణ కల్పించి ఆర్థికంగా వారికి స్వావలంబన చేకూర్చే దిశగా తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం అద్భుతమైన సెర్ప్ ను కెసిఆర్‌గారు స్త్రీ నిధి పథకా పేరు మర్చిండు .. అయితే ఈ పథకానికి చెదలుపెట్టి, మహిళలకు ఉపయోగపడకపోవడం కాకుండా వారి జీవన విధానంలో అనేకానేక సమస్యలను తెచ్చిపెడుతోంది.. స్త్రీనిధి సమాఖ్యకు చీడపురుగులా మంత్రి ఎర్రబెల్లి దాపూరించ్చిండు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మైక్రో ఫైనాన్స్ సంస్థల అరాచకాలకు అడ్డుకట్ట వేసి, మహిళలు వారి భారిన పడకుండా కాపాడేందుకు సెర్ప్ సంస్థకు అనుబంధంగా 2011 లో స్రీనిధి సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది..మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ, సబ్సిడీ రుణాలు ఇస్తోంది.. తొలుత రుణాలు పొందిన మహిళా సంఘాలు క్రమం తప్పకుండా తిరిగి బ్యాంకులకు చెల్లిస్తే.. ఆ సంఘాల వారు కట్టిన వడ్డీ డబ్బులను ప్రభుత్వమే భరిస్తూ రియంబర్స్ మెంట్ కింద మంజూరు చేస్తుంది.. ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళమీద తాము నిలబడేందుకు ఏర్పాటు చేసిన స్త్రీ నిధి సంస్థను కొందరు రిటైర్డ్ ఉద్యోగులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటూ.. అందిన కాడికి దండుకోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.. స్త్రీ నిధి సమాఖ్యలో విద్యా సాగర్ రెడ్డి తాను చెప్పిందే వేదం.. ఉద్యోగస్తులకు ఇచ్చిందే జీతం అనే విధంగా తయారయింది.. సీనియర్లకు తక్కువ వేతనం.. జూనియర్లకు ఎక్కువ వేతనాలు ఇస్తూ.. విద్యా సాగర్ రెడ్డి తన మార్క్ ద్వంద నీతిని ప్రదర్శిస్తున్నాడు.. స్రీనిధిలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వ నిఘా కొరవడడం తో 5400 కోట్ల రూపాయల నిధులు ఉన్న సంస్థని తన కబంధ హస్తాల్లో పెట్టుకొని.. భారీ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. వడ్డించే వాడు తన వాడైతే కూర్చున్న చోటుకి ఆహార పదార్థాలు కదలి వస్తాయనే నానుడిని విద్యాసాగర్ రెడ్డి అక్షరాల అమలు చేస్తూ.. తనకి నచ్చిన వ్యక్తికి నచ్చినట్లు గా వేతనాలు ఇస్తుండటం వెనుకాల భారీ ప్రణాళిక దాగుందనే ప్రచారం సర్వత్రా వ్యక్తమవుతోంది.. స్త్రీ నిధిలో ఉద్యోగస్తులకు ఇస్తున్న వేతనాలను గమనించిన జాతీయ బిసి కమిషన్ సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలు చెల్లించాలని సిఫార్సు చేసిన ఆదేశాలను విద్యా సాగర్ రెడ్డి కనీసం పరిగణలోకి తీసుకోక పోవడం ఆయన చట్టాలకు ఇస్తున్న గౌరవం ఏంటో తెలియజేస్తుంది.. హన్మకొండ జిల్లాలోని మంత్రి ఎర్రబెల్లి నియోజకవర్గంలోనే అత్యధిక కార్యక్రమాలు చేస్తూ.. ఎర్రబెల్లి ఓఎస్డీ అండ దండలతో అక్రమాలకు తెరలేపినట్లు సమాచారం.. ఎన్నికలప్పుడు ఒక్క హుజురాబాద్ లోనే వడ్డీ లేని రుణాలు ఇచ్చారు. కెసిఆర్ ఎక్కడ అవసరం ఉంటే అక్కడ ఈ పథకాన్ని వాడు కున్నాడు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ నిధులను సైతం తనకు ఇష్ట మొచ్చినట్లుగా ఖర్చులు చేస్తూ.. చేసిన ఖర్చుల కంటే అధిక బిల్లులు పెట్టుకొని కాజేస్తున్నట్లు స్త్రీ నిధి సంస్థ ఉద్యోగస్తులు సైతం చర్చించుకోవడం ఆ సంస్థలో జరుగుతున్న అవినీతికి అద్దం పడుతుంది.. ఏ జీ. ఓ. ప్రకారం విద్యాసాగర్ రెడ్డి విధుల్లో కొనసాగుతూ తనకు తానే లక్షల్లో జీతాలు నిర్ణయించుకొని కాజేస్తున్నడంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు.. స్రీనిధి సంస్థకి ఐ.ఏ.ఎస్. అధికారిని నియమించి విద్యాసాగర్ రెడ్డి విధుల్లో చేసిన అవినీతి అక్రమాలపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విచారణ చెయ్యాలని కొరము.



## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు

వరంగల్(వాయిస్ టుడే) శ్రీ భద్రకాళి శాఖంబరి మహోత్సవాల్లో బాగంగా భద్రకాళీ అమ్మవారిని ఈ రోజు ఉదయం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు..అమ్మవారి ఆశిస్సులతో నియోజకవర్గ,జిల్లా,రాష్ట్ర ప్రజలు అందరు బాగుండాలని అన్ని రంగాల్లో నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలంతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్టు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు..



## కేసిఆర్ పాలనలో మహిళలకు భద్రతకరువైంది: షబ్బీర్ అలీ

కామారెడ్డి జిల్లా జులై 01(వాయిస్ టుడే ప్రతినిధి) కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం నుండి భారీగా మహిళలు కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే మహిళలకు భద్రత కాంగ్రెస్ తోనే అటు దేశంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాధ్యం ఈరోజు షబ్బీర్ అలీ బీడీ కార్మికుల గురించి మరియు డబల్ బెడ్ రూమ్ లు, డాక్రా మహిళల గురించి ఎంతో కృషి చేస్తున్నారు. కేసీఆర్ పాలనలో మహిళలకు భద్రత కరువైంది. డ్వాక్రా గ్రూపులు నిర్వీర్యం చేశారు.షబ్బీర్ అలీ తోనే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.



## చేవెళ్ల మండలం కమ్మెటలో మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమం

చేవెళ్ల: జూలై 1వాయిస్ టుడే ,చేవెళ్ల నియోజకవర్గం కమ్మెట గ్రామంలో మహాజన సంపర్క అభిమాన్ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ ఇంటింటికి కరపత్రాలు అందజేయడం జరిగింది.చేవెళ్ల మండలం కమ్మెట గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల విస్తారక్ ఇంచార్జ్, లక్షద్వీప్ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ హుస్సేన్ తో కలిసి దేశ ప్రధాని నరేంద్ర మోడీ 9 సంవత్సరాల సుపరిపాలన సందర్భంగా ప్రధాని మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లడానికి వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో కేంద్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వివరించారు. క్లస్టర్ గ్రామాలలో ఏర్పాటుచేసిన రైతు వేదికలకు కేంద్ర ప్రభుత్వం 12 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షలు నిధులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గ్రామాలలో వైకుంఠధామాలు డంపింగ్ యార్డులు గ్రామపంచాయతీ భవనాలు. పల్లె ప్రకృతి వనాలు నిరుపేదలకు ఐదు లక్షల విలువైన ఉచిత వైద్యం కోసం ఆయుష్మాన్ పథకం కేంద్ర ప్రభుత్వానిదే అనే విషయాన్ని గుర్తించాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి , శ్రీనివాస్ యాదవ్ బూత్ అధ్యక్షులు, శశిధర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి, చంద్రమోలి గౌడ్ బూత్ అధ్యక్షులు అనిల్ గౌడ్, బీజేవైఎం మండల్ సెక్రెటరీ, దినేష్ గౌడ్, బి ప్రవీణ్, మహేందర్, నరసింహ చారి, శివకుమార్, మల్లేష్, శంకర్ చారి, మన్మోహన్, ప్రశాంత్, రాజు గౌడ్, అరుణ్, గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్స్ డే



అశ్వాపురం, జులై 1.( వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో శనివారం అశ్వాపురం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, హెవీ వాటర్ ప్లాంట్ డెంటల్ డాక్టర్ మనీష్ శ్రీ వాస్తవ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పి సర్వేశ్వరరావు,సుంకరి సురేందర్, సెక్రటరీ దేవేందర్, ట్రెజరర్ వీరభద్రం, ఫాస్ట్ ప్రెసిడెంట్ రత్నాకర్, కిలారి కొండల రావు, కమటం నరేష్, పర్వత నరేష్, వర్మ రాజు, జగదాంబ స్వీట్స్ రాథోడ్, సునీల్, సజ్జ శ్రీను, కొడారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
ఆదివారం 2 జూలై 2023



## రైతుల ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం... డబ్బులు ఇవ్వడంలో ఆలస్యం పై న్యాయ సేవ సంస్థ కార్యదర్శి మురళీ మోహన్ పరిశీలన

భువనగిరి,జూలై 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- యాదాద్రి భువనగిరి జిల్లాలో రామన్నపేట, రాజాపేట,భువనగిరి లలోని రైతు వేదికలలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వ్యవసాయ న్యాయ సహాయ,సలహా శిభిరాలలో పారా లీగల్ వాలంటీర్ల ద్వారా కొంతమంది రైతులు తమ వరి పంట కొనుగోలులో,తూకం వేయటంలో, గ్రేడింగ్ ఇచ్చే విధానములో కొనుగోలు చేసినను డబ్బులు చెల్లించకుండా జరిగే జాప్యాల వలన రైతులకు తీవ్ర అన్యాయం, నష్టం జరుగుతుందని ఫిర్యాదు చేశారు. వారు ఇచ్చిన దరఖాస్తులపై న్యాయ సేవ సంస్థ కార్యదర్శి కె. మురళీ మోహన్ శనివారం రోజు పరిశీలించి సంస్థకు హాజరైన రైతులు, జిల్లా సివిల్ సప్లై అధికారులను వివరాలు అడిగి, రైతులకు సత్వర న్యాయ పరిష్కారం చూపేవిధంగా నివేదిక సమర్పించాలని,ఎ. ఇ .ఒల హాజరుకై ఇదే నెలలో వాయిదా వేసారు. అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లలో సేవలు అందిస్తున్న పారా లీగల్ వాలంటీర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి రైతులకు అవసరమైన న్యాయ సేవలు న్యాయ సేవ సంస్థ ద్వారా అందించటానికి కృషి చేయాలని తెలిపారు.

## నిమ్స్‌లో డా. అమరేశ్వర్‌కు సన్మానించి స్వామి వారి ప్రసాదం అందజేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



భువనగిరి,జూలై 1 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆలేరు నియోజకవర్గంలో నిమ్స్ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ అమరేశ్వర్ రావు, క్యాన్సర్ శాస్త్ర చికిత్స నిపుణురాలు డాక్టర్ గీత నాగశ్రీ సేవలు చరిత్రలో నిలిచిపోతాయని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి కొనియాడారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎంతో మందికి వారు వైద్యం అందజేసి పునర్జన్మ ను ఇచ్చారని గుర్తు చేశారు. శనివారం ప్రపంచ డాక్టర్ డే సందర్భంగా హైదరాబాద్ లోని నిమ్స్ ఆస్పత్రి లో వారిని కలిసి శాలువతో ఘనంగా సన్మానించి యదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారికి డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల రాజపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన 16 ఏళ్ల చిన్నారి చింతకింది సింధూ గుండె కు రంధ్రం పడి తీవ్ర అస్వస్థతకు గురై పరిస్థితి విషమంగా మారిందన్నారు. చాలా మంది వైద్యుల వద్దకు తీసుకెళ్లినా ఫలితం లేకపోయిందన్నారు. వెంటనే డాక్టర్. అమరేశ్వర్ సంప్రదించగా స్పందించి ఎంతో కష్టతరమైన గుండె శస్త్ర చికిత్స ను నిర్వహించి చిన్నారికి మరో జన్మను అందించారని తెలిపారు. ప్రస్తుతం చిన్నారి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఆయన సతీమణి క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణురాలు గీత నాగశ్రీ ఆలేరు లో ఉచితం గా మెడికల్ కాంప్ ను నిర్వహించి 200 మంది మహిళలకు సేవలను అందించారని గుర్తు చేశారు. అలాంటి వైద్యులు ఉన్నారు కాబట్టే ఎంతో మంది ప్రజలు ధైర్యంగా, హాయిగా జీవిస్తున్నారని చెప్పారు.




## సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన

అశ్వాపురం జులై 1.(వాయిస్ టుడే న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని సహకార బ్యాంకు నందు తెలంగాణ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్ర కమిటీ సభ్యులు బాలరాజు ఆధ్వర్యంలో శనివారం భోజనం విరామసమయంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార రంగంలో రెండు అంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలని, సహకార బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సహకార బ్యాంకులకు ప్రభుత్వమే మూలధనాన్ని సమకూర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్న యువ డాక్టర్లకు డాక్టర్ డే సందర్భంగా ఘన సన్మానం

భువనగిరి,జూలై 1: యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఏరియా ఆసుపత్రిలో సేవలందిస్తున్న యువ డాక్టర్ల కరణ్ రెడ్డి,అనిల్ రెడ్డి,మధు కుమార్, సైదులు,శివ,రాహుల్, స్వప్నను యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వాడి శ్రీధర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని డాక్టర్లను ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు పేదవాళ్లకు దూరమవుతున్న ఈరోజులలో పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతోని ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలందిస్తున్న డాక్టర్లకు సన్మానించుకోవడం అభినందనీయమన్నారు. నేటి ప్రభుత్వాలు కూడా విద్య వైద్యాన్ని ఉచితంగా అందేవిధంగా పేద ప్రజలు పెద్ద రోగాలకు గురై చికిత్స చేయించుకోలేక వైద్యం చేయించుకున్న అప్పులపాలై కుటుంబాలు చిన్నాభిన్నమై అప్పుల పాలవుతున్న పేద ప్రజలకు వైద్యులు ఉచితంగా వైద్య సేవలు అందించి సమాజంలోకి రావాలని అప్పుడే డాక్టర్ వైద్యో నారాయణ హరి అని ప్రత్యక్ష దైవంగా భావించి ప్రజల ఆధార అభిమానాలు పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొల్లూరి రాజు జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి సాల్వేర్ ఉపేందర్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్,అమానాత్ గ్యాస్ చిన్న,దర్గాయి దేవేందర్ నాకోటి రాము, కాలియా నాగరాజు, కొండమడుగు రాము,పాలడుగు శేఖర్, శ్రీకాంత్, నరసింహ పాల్గొన్నారు.

# నియోజకవర్గం యువతి యువకులకు అండగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

### ఉచితంగా టు వీలర్ మరియు ఫోర్ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ల పంపిణీకి శ్రీకారం



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జులై 1, సిద్దిపేట జిల్లా గౌరవ ఎంపీ BRS పార్టీ అధ్యక్షులు దుబ్బాక నియోజకవర్గం ఇన్చార్జి కొత్త ప్రభాకర్ రెడ్డి గారి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ పాపాని సురేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, చేపూరి శేఖర్ గౌడ్, పెద్ద గుండవెల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మల్లు గారి ప్రేమ, యువజన విభాగం అధ్యక్షుడు ధర్మారం కుమార్, దుబ్బాక మున్సిపల్ 10 వ వార్డు ఇన్చార్జ్ రాంప్రసాద్, దుబ్బాక సోషల్ మీడియా కన్వీనర్ మర్కంటి నవీన్, మిరుదొడ్డి రాకేష్ ల తో కలిసి మాట్లాడుతూ దుబ్బాక హెల్మెట్ లేకుండా నిత్యం ఎంతోమంది వాహన ప్రమాదాల్లో ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి ప్రమాదాల పాలవుతున్నారు జరమానాలు చెల్లిస్తూ ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ ప్రమాదాల పట్ల చలించిన మన మెదక్ ఎంపీ దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు సరికొత్త కార్యక్రమం నాంది పలికారు అర్హత గల ప్రతి యువకునికి ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కల్పించడంతో పాటు హెల్మెట్ ఉచితంగా అందించడానికి సిద్దిపేటలో గౌరవ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు గారి స్ఫూర్తితో కార్యక్రమం దుబ్బాకలో అమలకు శ్రీకారం చుట్టనున్నారు. దుబ్బాక నియోజకవర్గం విద్యార్థి విభాగం యువజన విభాగం ఆధ్వర్యంలో డ్రైవింగ్ లైసెన్స్, టూ వీలర్, ఫోర్ వీలర్, మరియు హెల్మెట్లు పంపిణీ కార్యక్రమ%శీ%ను అమలు చేయనున్నారు.

ఈ అవకాశం జూలై 4 నుండి జూలై 13 సాయంత్రం నాలుగు గంటల వరకు దుబ్బాక ఎంపీ గారి కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

కావలసిన పత్రాలు

1. ఆధార్ కార్డు.
2. రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు
3. బస్ సర్టిఫికెట్ / పదవ తరగతి మెమో

మంచి అవకాశాన్ని మీ గ్రామాల్లో ఉన్న BRS సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు విద్యార్థి విభాగం, యువజన విభాగం నాయకులు ముందుండి మీ గ్రామంలో ఉన్న అర్హులైన డ్రైవింగ్ లైసెన్స్ లేని ప్రతి వాహన దారుడికి అందేలా కృషి చేయాలని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పడాల రాజు, ప్రసాద్ గౌడ్, రాకేష్, రాజేందర్ రెడ్డి, అభిరామ్ రెడ్డి, కార్తీక్ లు తదితరులు పాల్గొన్నారు.



## అంకితభావంతో పనిచేసే ప్రతి వైద్యుడు దైవంతో సమానం

దుబ్బాక (వాయిస్ టుడే )న్యూస్ జూలై 1, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లైన్స్ క్లబ్ కార్యదర్శి నిర్మల రాణి అంకితభావంతో పనిచేసే ప్రతి వైద్యుడు దైవంతో సమానమని సిద్దిపేట జిల్లా లైన్స్ క్లబ్ కార్యదర్శి నిర్మల రాణి అన్నారు సిద్దిపేట జిల్లా దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్స్ డే ను పురస్కరించుకొని సిద్దిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ హేమరాజ్ సింగ్ ను శాలువా కప్పి మెమొంటోను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలోని కాకుండా ఇతర జిల్లాలో ఉన్నటువంటి నిరుపేదలు దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి చికిత్స పొందుతున్నారు.



## తూప్రాన్‌లో ఘనంగా శని త్రయోదశి పూజలు

మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే న్యూస్ : మెదక్ జిల్లా గజ్వేల్ నియోజకవర్గం తూప్రాన్ పెద్ద చెరువు గట్టు పై వెలసిన వీరాంజనేయ స్వామి శనీశ్వర దేవాలయానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు . హనుమాల గురుస్వామి ఆలయ పూజారి శలక ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో వీరాంజనేయ స్వామికి ఉదయాన్నే పంచామృతా చందన అభిషేకం, మాన్యుసుక్త పారాయణం, సింధూర పూజ ఆకు పూజ, శని త్రయోదశి సందర్భంగా ప్రజలు వారి వారి దోషాల నుండి విముక్తి పొందుటకు శనేశ్వర స్వామికి నల్లబట్ట, నల్ల నువ్వులు, నువ్వుల నూనెతో ఆత్రేయ శర్మ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించి తైలాభిషేకం పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో రామనామ భజనతో భక్తి స్మరణతో మార్మోగింది. అనంతరం పండితులు ఆత్రేయ శర్మ మాట్లాడుతూ ఇక్కడ దేవాలయం భక్తులకు భక్తితో కోరిన కోరికలు నెరవేరుస్తూ , శని త్రయోదశి నాడు నల్ల నువ్వులు నువ్వుల నూనెతో భక్తులు పూజలు నిర్వహించి వారి వారి దోషాల నుండి విముక్తి పొందుతున్నారని భగవంతుని దయవల్ల ఎంతోమంది బాగుపడ్డారని వారు వారి కుటుంబీకులతో ఆయురారోగ్యాలతో జీవిస్తున్నారని ఆపదలో ఉన్న వారికి కలిగయువ దైవం హనుమంతుడని ఉదయాన్నే లేచి దైవారాధన చేస్తే వారికి సుఖసంతోషాలు ఉండునని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. దేవాలయానికి చుట్టుపక్కల గ్రామ ప్రజలు , గ్రామస్తులు ప్రజాప్రతినిధులు తదితరులు హాజరై భక్తితో పూజలు నిర్వహించారు.

## మొదటి అవకాశంలోనే జగిత్యాల విశేష అభివృద్ధి

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



జగిత్యాల జిల్లా బ్యూరో (జులై 01,23)వాయిస్ టుడే:ముఖ్య మంత్రి కేసిఆర్, నిజామాబాద్ ఎమ్మెల్సీ కవితల సహకారంతో ఎమ్మెల్యేగా మొదటి అవకాశంలోనే నియోజకవర్గాన్ని విశేషంగా అభివృద్ధి చేయగలిగానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.జగిత్యాల పట్టణంలోని 11వ వార్డ్ గాంధీనగర్ లో శనివారం రూపాయలు 5 లక్షలతో మిత్త అయ్యళ్వార్ సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మిత్త అయ్యళ్వార్ కులానికి నాకు ఎంతో అవినాభవ సంబంధాలు ఉన్నాయని అన్నారు. జగిత్యాల పట్టణంలో గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధిని చేసి చూపామని తెలిపారు. నిజామాబాద్ రూట్ లో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని దృష్టిలో పెట్టుకొని 18 కోట్లతో ఫోర్ వే పనులు చేపడుతున్నామని తెలిపారు. కెసిఆర్ వల్ల దళిత బంధు కళ్యాణ లక్ష్మి పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బాలే లత శంకర్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రాధాన కార్యదర్శి అల్లాల ఆనంద్ రావు, రైతు సమన్వయ సమితి నాయకులు అల్లాల దామోదర్ రావు ,మిత్త అయ్యళ్వార్ కుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరునగరి శ్రీనివాస్, సభ్యులు పరంకుశం క్రాంతి, పెద్ది ఉదయ్, తిరికోవెల వేణు, తిరునగరి రాజు, రంగయ్య, నరసయ్య, బీ.ఆర్.ఎస్ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సజావుగా సాగిన గ్రూప్-4 పరీక్షలు



మంచిర్యాల జిల్లా జూలై 01 (వాయిస్ టుడే) జిల్లాలో గ్రూప్-4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగాయని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, గర్మిళ్ళ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రూప్-4 పరీక్ష కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రూప్-4 పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని తెలిపారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా త్రాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరాలు తదితర అన్ని సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 27 వేల 801 అభ్యర్థులు పరీక్ష వ్రాసేందుకు 94 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, కాగా శనివారం జరిగిన పరీక్షలకు 22 వేల 914 మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, పరీక్ష కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడి కష్టాలు పట్టించుకోని రాష్ట్ర సర్కార్

### ధరల నియంత్రణపై పట్టింపులేని ప్రభుత్వం

### కూరగాయలపై ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్



జగిత్యాల, (జూలై 1,23)వాయిస్ టుడే:సామాన్యుల కష్టాలు పట్టించుకోని ముఖ్యమంత్రి కేసీఆర్ సర్కార్ ను రానున్న ఎన్నికల్లో గద్దే దించాలని, అందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జగిత్యాల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు.ఆలిండియా మహిళా కాంగ్రెస్ పిలుపుమేరకు శనివారం జగిత్యాల లో కూరగాయల, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా విజయలక్ష్మి ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ మహారాష్ట్ర కు 6 వందల కార్లల్లో ప్రచారానికి వెళ్ళిరావడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దొరికిన సమయం రాష్టంలోని సామాన్యుల కష్టాలు తెలుసుకోవడానికి తీరికలేకపోవడం బాధాకరమన్నారు.అకాలవర్షాలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిన నష్ట పరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు.

దిగుబడి తగ్గడంతో కూరగాయల ధరలు అమాంతం పెరిగి సామాన్యులకు అందుబాటులో లేకుండా పోయాయాని, ఇందుకు ప్రభుత్వం కూరగాయలపై సబ్సిడీ ఇచ్చి రైతులను, వినియోగదారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 9 రకాల నిత్యావసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించి పేద, బడుగు, బలహీన వర్గాల వారిని ఆదుకుందని విజయలక్ష్మి గుర్తు చేస్తూ, కేసీఆర్ ప్రభుత్వం పేదలను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు.

నిత్యావసర, కూరగాయల ధరలను ప్రభుత్వం నియంత్రించాలని ఆమే డిమాండ్ చేశారు.అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు కేసీఆర్ హామీ ఇచ్చిన ప్రకారం పరిహారం ఇవ్వాలన్నారు.

తెలంగాణ ప్రజల గురించి ఆలోచించే సమయం లేని ముఖ్యమంత్రి కేసీఆర్ కు తగిన రీతిలో ప్రజలు బుద్ధి చెప్పాలని విజయలక్ష్మి కోరారు.ఈ కార్యక్రమంలో అల్లాల సరిత రమేష్ రావు, చిట్ల లత, నాగిరెడ్డి రజిత, లత, రూప, సౌజన్య, నాయకులు మన్సూర్, కౌన్సిలర్లు దుర్గయ్య, నక్క జీవన్, ముంజాల రఘువీర్ గౌడ్, గోలి శేఖర్, రజినీకాంత్, రియాజ్, సంతోష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రంగా “పాదయాత్ర”

## భట్టితో కలిసి కథం తొక్కిన మహిళలు

## ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు

ఖమ్మం రూరల్: సీఎల్పీ నేత.. ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 108వ రోజు జనసంద్రంగా మారింది. ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్డు నుంచి శనివారం ఉత్సహంగా సాగింది. పాదయాత్ర ప్రారంభానికి ముందు కళాకారుల చేసిన వినూత్న ప్రదర్శనలు, డప్పు వాయిద్యాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఖమ్మం-హైదరాబాద్ జాతీయ రహదారిపై జరుగుతున్న యాత్రలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కదం తొక్కారు. జై కాంగ్రెస్ అంటూ నినాదాలు మారు మ్రోగాయి. ఈ సందర్భంగా భట్టి చిరు వ్యాపారులు, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, తప్పకుండా మీ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ,భరోసాను కల్పించారు. రహదారిపై జనం కిక్కిరిసిపోవడంతో ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్తంభించిపోయింది. ఈ యాత్ర కోదాడ క్రాస్ రోడ్డు నుంచి మొదలై, వరంగల్ క్రాస్ రోడ్డు, పెద్దతండ, జలగంనగర్ మీదుగా ఖమ్మం నగరంలోకి చేరుకుంది.





## వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే

మంచిర్యాల జిల్లా జూలై 01 (వాయిస్ టుడే) వనితా వాక్కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో డాక్టర్స్ డే ని ఘనంగా నిర్వహించారు, పట్టణంలోని ప్రముఖ డాక్టర్లను ఈ సందర్భంగా వారు సన్మానించారు. అనంతరం వనితా వాక్కు ఫౌండర్ రంగు వేణుకుమార్ మాట్లాడుతూ ఆపద సమయాల్లో రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలకు వైద్యం చేస్తూ డాక్టర్లు కాపాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్న చంద్రదత, కవిత, సునీత, సత్యవతి, శైలజ, తేజస్విని, అవంతి, రజని తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రతి ఒక్క వైద్యులు ముందున్నారు



ఆర్మూర్ : నిజాంబాద్ జిల్లా ఆర్మూర్ ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యులు వి ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు శ్వేత ముత్యం రెడ్డి, ఆది ఆసుపత్రి వైద్యులు శ్రీనివాస్ పటేల్, జెనీవా ఆస్పత్రి డాక్టర్ రఘురాం అయింది ఆర్మూర్ ఐఎంఏ ప్రతిదురు ప్రతినిధులు బాల్రాజ్ మెమోరీ హాస్పిటల్ డాక్టర్ డాక్టర్లు ఝాన్సీ బాలరాజ్ రాకేష్, లైఫ్ హాస్పిటల్ భాను రామగిరి తదితరులు మాట్లాడుతూ ఆల్ ఇండియా డాక్టర్స్ డే సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పేద ప్రజలకు వైద్యం అందించాలని సంకల్పంతో ఆసుపత్రుల్లో ప్రారంభించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ప్రతి ఒక్క వైద్యులు ముందున్నారని వారు తెలిపారు .ఈ సందర్భంగా వైద్య వృత్తి చేస్తున్న ప్రతి ఒక్క డాక్టర్స్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. వైద్య వృత్తి భగవంతునితో సమానంగా భావించి వైద్య వృత్తిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారు క్షేమంగా కోలుకోవాలని ఆధునిక వైద్య సేవలు అందిస్తున్నామని వారు తెలిపారు.



## భుజంగ రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన సుర కంటి జంగారెడ్డి

బీబీనగర్ : బీబీనగర్ మండలం మాజీ మండల పార్టీ అధ్యక్షులు మరియు మాజీ ఎంపీటీసీ బీజేపీ సీనియర్ నాయకులు యాస భుజంగ రెడ్డి పార్థివ దేహానికి నివాళు లర్పించిన మండల పార్టీ అద్యక్షులు సుర కంటి జంగారెడ్డి , బోయపల్లి గోపాల్ రెడ్డి, ముష్కె సత్యనారాయరెడ్డి, సోమరం శంకర్, రవి, పాదం శ్రీశైలం, మదు, బద్దం స్వామీ, వినోద్, వెంకట్రామిరెడ్డి, లక్ష్ మైయ్య, తోట కూర వెంకటేష్ పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల దేవయ్య



కరీంనగర్ జూలై 01(వాయిస్ టుడే )రామడుగు మండలంలోని వేదిర గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన విలాసాగరపు. పెద్ద వెంకటయ్య, మిట్ట శారద, మరియు కుంబోజి మనమ్మ, గుర్రం కనుకవ్వ, కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి సుద్దాల దేవయ్య మరియు వారితో పాటు బిజెపి మండల కిసాన్ అధ్యక్షులు ఎడవల్లి రాజి రెడ్డి , ఆల్ ఇండియా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు బి రెడ్డి కర్ణాకర్ రెడ్డి,అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్స్ డే

### ఎం వెంకటాయపాలెం పీహెచ్‌సీలో కేక్ కట్ చేసిన సిబ్బంది




ఖమ్మం రూరల్: దేశవ్యాప్తంగా ప్రతీ ఏటా జూలై 1 వ తేదీన “జాతీయ వైద్యుల దినోత్సవం” జరుపుకుంటారు. డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ జయంతి, వర్ధతి ఒకే రోజు కావడం అదేరోజు డాక్టర్సడే గా జరుపు కుంటున్నారు. డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జూలై 1 , 1882 న జన్మించాడు. జూలై 1, 1962 లో అదే తేదీన మరణించాడు. 80 సంవత్సరాల వయస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1961 ఫిబ్రవరి 4లో భారత ప్రభుత్వం దేశ అత్యున్నత పౌర పురస్కారం, భారతరత్న పురస్కారంతో సత్కరించింది. ఖమ్మం రూరల్ మండలం ఎం వెంకటాయపాలెం పీ హె చ్ సీ లో శనివారం ఘనంగా డాక్టర్స్ డే నిర్వహించారు. ఈ సదర్భంగా వారు కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు శ్రీదేవి, సుష్మా, శ్రీరాములు, చంద్రశేఖర్, శ్రీదేవి, లక్ష్మి నర్సయ్య పాల్గొన్నారు.

## యువకుడు ప్రాణాలు కాపాడిన సిఐ గోపి

ఖమ్మం: రైలు నుండి జారిపడిన వ్యక్తిని సమయానికి ఆసుపత్రిలో చేర్పించి సీఐ తుమ్మ గోపి మానవత్వాన్ని చాటుకున్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్ సమీపంలో బీదర్ ఎక్స్ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓయువకుడు ప్రమాద వశాత్తు కిందకు జారీ పడడంతో అతని రెండు కాళ్లు నుజు నుజ్జు అయ్యాయి. అది గమనించిన స్థానికులు డయల్ 100 కు కాల్ చేయడంతో సమాచారం అందించారు. వెంటనే పోలీస్ సిబ్బంది అక్కడికి చేరుకుని గాయపడిన వ్యక్తిని పరిశీలించి 108 సమాచారం అందించారు. ఆ వాహనం అందుబాటులో లేక రావడం ఆలస్యం అవుతుండటంతో అతనిని వెంటనే సిఐ గోపి, సిబ్బంది వెంటనేవ్వాహనంలో ఆసుపత్రికి తరలించారు.

# ప్రశాంతంగా గ్రూప్-4 ఎగ్జామ్

**ఒక్క నిమిషం ఆలస్యంతో పరీక్ష రాయని ముగ్గురు అభ్యర్థులు**

**పరీక్షా కేంద్రాలను పరిశీలించిన డీఈవో ఖమ్మం రూరల్ సీఐ**

**చంటి పిల్లలను పట్టుకున్న బంధువులు**





కూసుమంచి జులై 1 : కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జేవిఆర్ ప్రగతి డిగ్రీ కాలేజీ నందు శనివారం జరిగిన గ్రూప్ ఫోర్త్ ఎగ్జామ్ ప్రశాంతంగా నిర్వహించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు 360 మంది గాను ఇద్దరు అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యం రాగా అధికారులు పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదు జె.వి.ఆర్ డిగ్రీ కాలేజీ నందు 528 మందికి గాను ఒక్కరూ ఆలస్యంగా రావడంతో పరీక్షా కేంద్రానికి అనుమతించలేదు, పరీక్షా కేంద్రాల వద్ద కూసుమంచి ఎస్సై రమేష్ కుమార్ పోలీస్ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. డి ఈ ఓ సోమశేఖర్ శర్మ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించి, అభ్యర్థుల హాల్ టికెట్ ను తనిఖీ చేశారు. జె వి ఆర్ డిగ్రీ కాలేజ్ వద్ద ఓ అభ్యర్థికి గెజిటెడ్ సంతకం అవసరం కాగా ఖమ్మం రూరల్ సీఐ రాజిరెడ్డి సంతకం చేసి పరీక్ష కేంద్రానికి పంపారు. చంటి పిల్లలను తమ బంధువులు ఎత్తుకున్నారు. బంగారం రింగులు, ద్విచక్ర వాహనాల తాళాలు, ఇతర వస్తువులను అనుమతించక పోవడంతో అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు.

# పోలీసమ్మ ఒడిలో పాప..

## తల్లిదండ్రులు పరీక్ష రాసేందుకు వెళ్లగా పాపకు పాలు పట్టించి, లాలించిన ట్రాఫిక్ సిఐ అంజలి






ఖమ్మం: ఖమ్మం నగరంలో శనివారం జరిగిన గ్రూప్-4 పరీక్షలలో భాగంగా జిల్లాలోని ఏన్కూర్ మండలం, గార్ల ఒడు గ్రామానికి చెందిన గాంధీ, ఉషారాణి అను భార్యాభర్తలు పరీక్ష రాసేందుకు తన 6 నెలల పాపను తీసుకొని ఖమ్మం వచ్చారు. పాపను వాళ్ళ బంధువుల్లో ఒకరికి అప్పజెప్పి వెళ్లేందుకు వేచి చూడగా బంధువులు రావడం ఆలస్యమైంది. దీంతో పరీక్ష సమయం అవుతుండటంతో.. అక్కడ విధుల్లో ఉన్న ఖమ్మం నగర ట్రాఫిక్ సిఐ ఎన్.అంజలి పరీక్షా సమయం అవుతుందని పాపం నేను చూసుకుంటాను.. మీరు వెళ్ళండి అని పరీక్ష హాల్లోకి తల్లిదండ్రులు పంపారు. ఆ పాపను స్వయంగా ఆవిడే దగ్గర ఉంచుకొని పాలు తెప్పించి పాపకు ఆ పాలు తాపించి కొద్దిసేపు లాలించారు. సుమారు గంట తర్వాత వచ్చిన పాప బంధువులకు పాపను అప్పగించారు. అయితే పాపను లాలించిన ట్రాఫిక్ సీఐను అంజలిను స్థానికులు అభినందించారు. పరీక్ష రాసేందుకు వచ్చిన వారి తాలూకా బంధువుల్లో ఒకరు ఫోటోలు, వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో వైరల్ అయింది. అది చూసిన పోలీస్ అధికారులు, పలువురు రాజకీయ నాయకులు అంజలికి ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.



## రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు సాయిచంద్‌కు ఘన నివాళులు

ఖమ్మం (పాలేరు ఎక్స్‌ప్రెస్ న్యూస్): ఖమ్మం నగరంలో జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నగర అధ్యక్షులు తొగర భాస్కర్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు సాయి చంద్ కు ఘనంగా నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా B.R.S పార్టీ E.C కమిటీ మెంబర్ హెచ్ ప్రసాద్, ఆరెంపల వీరభద్రం, సిటీ సెంటర్ లైబ్రరీ డైరెక్టర్ కంచర్ల దయాకర్ రావు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్ లు పాల్గొని మాట్లాడారు. దళిత జాతి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ కళాకార గాయకుడు సాయి చంద్ అకాల మరణం తెలంగాణ దళిత కుటుంబాలు తీరని శోకసముద్రంలో మునిగిపోయారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సాయి చంద్ ఆశయాల కొరకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎస్సీ కుటుంబాలు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర B.R.S పార్టీ S.C% సెల్ కమిటీ ప్రచార కార్యదర్శి మాతంగి అనిల్ కుమార్, ఎస్సీ సెల్ కమిటీ ప్రధాన కార్యదర్శి కాలంగి దేవదానం , ఖమ్మం నగర వన్ టౌన్ ఎస్సీ సెల్ కన్వీనర్ నెమలి కిషోర్ కుమార్ , నగర టూ టౌన్ కన్వీనర్ గంట భీమయ్య , ఖానాపురం హవేలీ కన్వీనర్ ఎడవల్లి బిక్షం, నారమళ్ళ వెంకన్న, నామవరపు ఈశ్వర్, కంచపోగు అశోక్, గండమల్ల సంగయ్య, రఘునాథపాలెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంపాటి రవికుమార్ పాల్గొన్నారు.

